Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఏప్రిల్ 11, 2025 | సంపుటి - 20 | సంచిక 189 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రాణా అప్పగింత
# భారత్ దౌత్య విజయం

**అమెరికా కోర్టుల్లో మూసుకుపోయిన దారులు**

**ఎట్టకేలకు భారత్‌కు అప్పగించిన అమెరికా**



ముంబై : ముంబయిలో 16 ఏళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఆ దాడికి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవ్వుర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. అయితే, ముంబయి దాడి కేసులో విచారించేందుకు గాను అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్లు పట్టింది. 2లో

## యంగ్ ఇండియా
# నా బ్రాండ్

## సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

**విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం**

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్**





**ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని... తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు.**

హైదరాబాద్ : దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని మిగతా 2లో

## కాంగ్రెస్ అంటేనే
# కబ్జాలు.. కక్షసాధింపులు

**నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్**



హైదరాబాద్ : ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించ కుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవ డమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్య బట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. మిగతా 2లో

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో
# వర్షం

**హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం**

**అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన**



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. 2

## తెలంగాణ పల్లెలకు
# చేరువగా ఇంటర్నెట్

**ప్రతి ఇంటికీ సాకేతికత చేరాలన్నదే లక్ష్యం**

**ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు వెల్లడి**




హైదరాబాద్ : ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించా లన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. 2లో

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**జింకలు చనిపోయినా పట్టించుకోరా**

**కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం**

**మీడియా సమావేశంలో హరీష్‌రావు వెల్లడి**




**చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు.**

హైదరాబాద్ : ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరి స్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. మిగతా 2లో



## కంచగచ్చిబౌలి భూములను
# పరిశీలించిన కేంద్ర కమిటీ

**ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ**

**నివేదిక సమర్పించిన ప్రభుత్వం**

హైదరాబాద్ : నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలిం చేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శిం చిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. మిగతా 2లో



## బడిబాట తరహాలో
# పిల్లలను గుర్తించాలి

**వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి**

**పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి**

**అధికారులకు సూచించిన మంత్రి సీతక్క**

**బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యా నించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు..**

హైదరాబాద్ : రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో మిగతా 2లో

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా
# బిజెపిదే అధికారం

**రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం**

**బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్**

హైదరాబాద్ : తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. 2



# రాణా అప్పగింత భారత్ దౌత్య విజయం

దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు. బాల్యంలో పాకిస్థాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టెంట్‌గా భారత్‌లో పలుమార్లు పర్యటించాడు. ఇతడికి తన ఇమిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వుర్ సాయం చేసినట్లు- సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబరులో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తొయిబా తోపాటు, డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2009లో వేసిన తొలి ఛార్జిషీటులో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఏ 2011లో వేసిన ఛార్జిషీట్‌లో మాత్రం తొలిసారి అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్‌ఐఏ దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడించింది. రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అనుమతించింది. అయితే, ఇప్పటికే ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరఫు న్యాయవాదులు వాదించారు. అయినప్పటికీ వారి వాదనను కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ కూడా భారత్‌కు రాణాను అప్పగించేందుకు అంగీకరించారు. భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు ఫిబ్రవరి 11న ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో భారత్ విమానం ఎక్కడం అనివార్యమైంది.

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

# రాణా పాక్ జాతీయుడు కాదు

### అతను కెనడా పౌరస్తవం కలిగి ఉన్నాడు
### పాకిస్థాన్ తప్పించుకునే యత్నం

న్యూఢిల్లీ : ముంబై ఉగ్రవాద దాడుల్లో 166 మంది మరణానికి కారణమైన పాక్-కెనెడియన్ ఉగ్రవాది తహవూర్ రాణాని భారత్‌కి తీసుకువచ్చారు. అమెరికా అతడిని ఇండియాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. గురువారం భారతీయ అధికారులు, రాణాని ఢిల్లీకి చేర్చారు. ఇతడిని ప్రశ్నించేందుకు ఎన్‌ఐఏ, ఇతర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ప్రశ్నించేందుకు సిద్ధమయ్యాయి. ఇదిలా ఉంటే, ఈ వ్యవహారానికి పాకిస్తాన్ దూరంగా ఉంది. కెనడాకు వెళ్లిన తర్వాత తన పౌరసత్వాన్ని పునరుద్ధరించు కోవడానికి రాణా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని, అంటే కెనడాకు వలస వెళ్లిన వారికి పాకిస్తాన్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, రాణా కెనెడియన్ జాతీయుడిని స్పష్టంగా ఉందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ చెప్పినట్లు- పాకిస్తాన్ నివేదించింది. తహవూర్ రాణా గత రెండు దశాబ్దాలుగా పాక్ పత్రాలను పునరుద్ధరించలేదని వెల్లడించారు. అయితే, ఉగ్రవాది రానాకి పాకిస్తాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నాయి. ఈ మూడింటి సమన్వయంతోనే ముంబై ఉగ్రదాడులు జరిగాయనేది ఓపెన్ సీక్రెట్. రాణా మరో ఉగ్రవాది పాకిస్తానీ అమెరికన్ డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషించాడని నిఘా సంస్థలు భావిస్తున్నాయి. అంతకుముందు, కోపెన్‌హాగన్‌లోని ఒక వార్తాపత్రికపై దాడి చేయడానికి ప్లాన్ చేయడం, ముంబై దాడులకు కారణమైనందుకు, పాకిస్తాన్‌కి చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాల ఉన్న కారణంగా అక్టోబర్ 2009లో అమెరికా ఎఫ్‌బీఐ రాణాని అరెస్ట్ చేసింది. రెండు ఏళ్ల తర్వాత దోషిగా నిర్ధారించబడ్డాడు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్

దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీని బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు- .. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్‌ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

# తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

# తెలంగాణ పర్యాటక విధానం భేష్

### ఆతిథ్యరంగానికి పెరుగుతున్న ఆదరణ

ముంబై : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టు-బడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టు-బడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టు-బడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

# కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.. కక్షసాధింపులు

ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# పాక్‌లో దాగివున్న ఉగ్రవాదులందరినీ ఏరేయాలి

### కసబ్ మాదిరిగా అందరికీ ఉరేయాల్సిందే

న్యూఢిల్లీ : ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి దిల్లీ విమానాశ్రయానికి అతడిని తీసుకొచ్చారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అతడిని ఎన్‌ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీంతో ఎన్‌ఐఏ ప్రధాన కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ... తహవ్వూర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకు న్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేళ్లేనని చెప్పారు. ముంబై దాడిలో 10 మంది ఉగ్రవాదులు ముంబయిలోని వివిధ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 166 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం యావత్ ప్రపంచాన్ని తీవ్ర విషాదానికి గురిచేసింది.

# వ్యభిచార గృహాలతో సంబంధం

### భారత సంతతి సిఇవో అరెస్ట్

వాషింగ్టన్ : అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సోరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

# తహవుర్ రాణా ఆటకట్టించిన ఆనాటి ఎస్‌పి



## నేడు ఎన్‌ఐఎ చీఫ్‌గా విచారణకు సిద్ధం

న్యూఢిల్లీ : ఎట్టకేలకు ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవుర్ రాణా ఆటకట్టింది. అమెరికాలో చట్టపరమైన దారులన్నీ మూసుకుపోవడంతో ఇండియాకు అప్పగించేందుకు అమెరికా అంగీకరించడం, ప్రత్యేక విమానంలో ఆయనను ఢిల్లీకి తీసుకుని రావడం జరిగింది. రాణా అప్పగింత భారతదేశ కీలక దౌత్యవిజయంగా చెప్పుకోవాలి. అయితే దీని వెనుక తన వాదనను బలంగా వినిపించి రాణాను అప్పగించేందుకు అమెరికా కోర్టును ఒప్పించడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు రాణాను ఇండియాకు తీసుకురావడంతో ఆయనను మొదటిసారిగా ఇంటరాగేట్ చేయనున్న పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారి కూడా ఆయనే. ముంబై దాడుల సమయంలో కసబ్‌తో మొదటిగా తలపడింది కూడా ఆయనే కావడం విశేషం. అప్పట్లో ముంబై సెంట్రల్ ప్రాంతం అడిషనల్ పోలీసు కమిషనర్‌గా ఉన్న ఆయన...ఇప్పుడు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనే సదానంద్ దాతే. 2008లో ముంబై సెంట్రల్ అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్న సదానంద్ దాతే వెంటనే అప్రమత్తమయ్యారు. ఇద్దరు ఉగ్రవాదులు ఆసుపత్రిలోకి చొరబడ్డారనే సమాచారం అందింది. అది మహిళలు, చిన్నారుల చికిత్సా కేంద్రం కావడంతో ఉగ్రవాదులు వారిని బందీలుగా పట్టుకుని ఉండొచ్చని గ్రహించిన దాతే వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఇద్దరు ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్తాయిల్ అని ఆ తర్వాత నిర్ధారణ అయింది. ఆసుపత్రి పైకప్పు నుంచి ఉగ్రవాదులు విచాక్షణారహితంగా కాల్పులకు దిగారు. దాతే ఎదురుకాల్పులు జరిపినప్పటికీ టార్గెట్ దూరంగా ఉడటం, పైనుంచి కాల్పులు కావడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. కసబ్ పైనుంచి విసిరిన గ్రెనేడ్ దాతేకి సరిగ్గా మూడడుగుల దూరంలో పడింది. దాతే టీమ్‌లోని సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ మోరే అక్కడికక్కడే మృతి చెందగా, దాతే, మరో ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ చికిత్సకు నిరాకరించిన దాతే ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ కొనసాగించారు. సరిగ్గా 40 నిమిషాల తర్వాత.. ఆసుపత్రిలోని ఆరవ అంతస్తు వరకూ దాతే చేరుకున్నారు. రూఫ్‌టాప్ చేరడానికి దారితీసే మెట్ల దగ్గర నుంచి ఉగ్రవాదులపై కాల్పులు జరిపారు. దీంతో ఉగ్రవాదులు మరో గ్రెనేడ్ విసిరారు. అది ఆయనకు సమీపంలోనే పేలడంతో కాళ్లు, ముఖానికీ తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. ఇదే అదనుగా భావించిన ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు. దాతే సాహసానికి మారుపేరుగా డిపార్ట్‌మెంట్‌లో పేరు తెచ్చుకుని అంచెలంచెలుగా ఎన్‌ఐఏ చీఫ్ స్థాయికి ఎదిగారు. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన ఒక గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా పనిచేయగా, ఆయన తల్లి పనిమనిషిగా పనిచేశారు. ఆ తర్వాత క్రమంలో ముంబై పోలీసు శాఖలో, సీబీఐలో, మహారాష్ట్ర ఏటీఎస్‌లో దాతే కీలక సేవలు అందించారు. ముంబై దాడుల సమయంలో ఆయన చూపించిన తెగువ, సాహసానికి గాను ధైర్యసాహసాలకు ఇచ్చే ప్రెసిడెంట్ గాలంటరీ మెడల్ అందుకున్నారు. ఏడాది క్రితమే ఎన్‌ఐఏ డైరెక్టర్ జనరల్‌గా దాతే నియమితులయ్యారు. 17 ఏళ్ల క్రితం మృత్యువు అంచులవరకు వెళ్లిన ముంబై దాడుల కేసులో ప్రమేయం ఉన్న రాణాను ఇప్పుడు ప్రశ్నించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.

# పోలీసులపై ఇంత నీచంగా వ్యాఖ్యలా

## జగన్‌పై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావాలంటే... యుగాంతం అయిపోవాలి అంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎద్దేవా చేశారు.. విజయనగరం జిల్లా మెంటాడ మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆమె.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు.. ఓ మాజీ సీఎం.. పోలీసుల బట్టలు ఊడదీస్తాననడం ఎంతవరకు కరెక్ట్ అని నిలదీశారు.. జగన్ సభ్యత సంస్కారం లేని వారిలా మాట్లాడుతున్నారు అని ఫైర్ అయ్యారు.. గొడ్డలి పోటు-కు.. గుండె పోటు-కి తేడా తెలియని వారు.. కోడి కొత్తి డ్రామాలు చేసినవారు.. పదవులు కోసం.. సొంత తల్లినే ఇంటి నుండి గెంటశారు.. ఆస్థి కోసం చెల్లిని బయటకు నెట్టేసినవారు అంటూ కామెంట్ చేశారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న జగన్ మోహన్ రెడ్డికి వన్ ప్లెస్.. వన్ భద్రత ఇవ్వాలి.. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి వారు కాబట్టి , జగన్ మోహన్ రెడ్డి.. నీకు అంత సెక్యూరీటీ- ఇచ్చారు.. నీకు 200 మంది పోలీసులు ఎందుకు, నీ డ్రామాలు వినడానికి ఎవరూ రెడీగా లేరన్నారు సంధ్యారాణి.. నీ వద్దకు జనాలు రావడం లేదు.. 100 మందిని డబ్బులు ఇచ్చి తెప్పించుకొని.. మీద.. మీద పడేసుకొని, ఇది పోలీసులు వైఫల్యం అని చెబుతున్నావు.. పోలీసులు యూనిఫామ్ నువ్వు తీసేస్తావా..? పోలీస్ యూనిఫామ్... అరటి తొక్క అనుకుంటు-న్నావా..? తీసి పారేయడానికి.. అని ఒక పోలీసు సోదరుడు బాగా అడిగాడు..? సె-టైర్లు వేశారు.. ఇక, వైసీపీ మరలా అధికారంలోకి రావాలంటే.. యుగాంతం అయిపోవాలి అని జోస్యం చెప్పారు.. రెడ్ బుక్ అంటే.. ఒక్కొక్కరికి షర్ట్ లు తడిసిపోతున్నాయిన అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు.

# పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

## అప్పడే అభివృద్ధి పనులకు ఆటంకం రాదు

## మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచన

విజయవాడ : పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, చేయాల్సిన పనులు నిలిచిపోతాయని అన్నారు. ఏపీ మున్సిపల్ కమిషనర్ల ఒకరోజు వర్క్ షాపు విజయవాడలో జరిగింది.. వర్క్‌షాప్ కు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్లు రెవెన్యూ పై దృష్టిపెట్టాలని అన్నారు.. అలాగే కలెక్షన్లు లేకపోతే ఏమీ చేయలేం అన్నారు.. ఏ మునిసిపాలిటీ- కలెక్షన్ ఆ మునిసిపాలిటీలోనే వినియోగించుకునేలా అవకాశం ఇచ్చారు.. వచ్చే మార్చి నాటికి 80 శాతానికి పైగా కలెక్షన్లు జరిగిపోవాలన్నారు.. కుక్కల స్టెరిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మునిసిపాలిటీ-లు స్వయం పరిపాలన చేయాలి.. కలెక్షన్లు లేనిదే మనం ఏమీ చేయలేం.. 2014-19 మధ్యలో అండర్ అసెస్మెంట్లు రెగ్యులరైజ్ చేయలేదు.. అప్పట్లో రాష్ట్ర ఖజానా బాగానే ఉండేది... ప్రతీ వారం కలెక్షన్ గురించి నేను అడుగుతూనే ఉంటాను.. ట్యాక్సులు కట్టకపోతే కరెంటు- కట్ చేస్తామని స్పష్టం చేశారు.. స్వచ్ఛ ఆంధ్ర, మునిసిపాలిటీ-లు 50-50 విధానంలో మెషీన్లు కొనాలి.. రాబోయే రోజుల్లో అంతా మెకనైజ్డ్ విధానాలే... రాబోయే రెండేళ్ళలో మునిసిపల్ బిల్డింగ్ లు కట్టే ఆలోచన లేదన్నారు మంత్రి నారాయణ.. చాలాకాలంగా ఉండిపోయిన చెత్త అక్టోబర్ 2 నాటికి లేకుండా చేయాలి.. ఆఆఇ, ఆఃఃఇ లు కూడా జరగాలి అన్నారు.. కుక్కలకు వేక్సినేషన్ పూర్తిస్థాయిలో జరగాలి.. గుంటూరులో చిన్న పిల్లాడి మరణం చాలా దారుణం.. కుక్కల స్టెరిలైజేషన్ అనేది ప్రధాన అంశంగా మీరు పూర్తి చేయాలి.. వేసవి నీటి ఎద్దడి కష్టం రాకుండా అందరూ చూడాలి... బిందెలు పట్టు-కుని మహిళలు రోడ్ల మీదకు రాకుండా చూడాలి అని ఆదేశించారు మంత్రి నారాయణ.. ఇక, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరంలో మునిసిపల్ కమిషనర్లు ఏం చేయాలి అనేది ఇవాళ వర్క్ షాప్ లో ఇవ్వడం జరుగుతుంది.. ఇవాళ ఇచ్చే విధానాల ఆధారంగా మునిసిపల్ కమిషనర్ల రివ్యూ జరుగుతుంది.. నగర జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతుంది .. ఆస్థిపన్ను వసూలు చేయడం ప్రధాన టార్గెట్‌గా ఉండాలన్నారు.. వసూలు చేసిన ఆస్థిపన్ను ఆయా మునిసిపాలిటీ-లే వినియోగించుకోవచ్చు.. మార్చి 30 నాటికి 80 శాతంపైగా రెవెన్యూ కలెక్షన్ ఉండాలి అని స్పష్టం చేశారు..

# విదేశాలు భారత్‌కు అప్పగించిన ఘరానా నేరస్థులు వీరే

చాలా మంది ఘరానా నేరస్థులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దేశంలో తీవ్ర నేరాలు చేసి విదేశాలకు పారిపోయారు. వారిని దేశానికి రప్పించడం అన్నది ప్రభుత్వానికి తలకు మించిన భారం. అయినా వారిలో చాలా మందిని ప్రభుత్వం రప్పించి శిక్షలు అమలు చేసింది. తాజాగా గురువారం తహవ్వూర్ హుసైన్ రాణా అనే నేరస్థుడిని రప్పించింది. ఇంత వరకు విదేశాలు అప్పగించిన ఘరానా నేరస్థులెవరో చూద్దాం.. అబూ సలెం(2005) 1993 బాంబే బాంబుల పేలుడు కేసులో అబూ సలెంను 2005 నవంబర్‌లో పోర్చుగల్ నుంచి భారత్‌కు రప్పించారు. అనేక చట్టపరమైన చర్చల అనంతరం ఆయనని రప్పించారు. అయితే ఆయనకి మరణశిక్ష, 25 ఏళ్లకు మించి జీవిత ఖైదు విధించబోమని భారత్ హామీ ఇచ్చాకే ఆయన అప్పగింత జరిగింది. జతేదార్ జగ్తార్ సింగ్ తారా(2015), పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో నిందితుడైన జతేదార్ జగ్తార్ సింగ్ తారాను 2015 జనవరిలో థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన బురైల్ మోడల్ జైలులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్నారు. క్రిస్టియన్ జేమ్స్ మైఖేల్(2018), బ్రిటిష్ఇటాలియన్ సంస్థ అగస్టా వెస్ట్‌ల్యాండ్‌తో జరిగిన ఓ ప్రధాన హెలికాప్టర్ ఒప్పందానికి సంబంధించి క్రిస్టియన్ జేమ్స్ మైఖేల్, భారత అధికారులకు లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయనని 2018లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఏఈ) నుంచి రప్పించారు. అప్పటి నుంచి ఆయన కస్టడీలోనే ఉన్నారు. రాజీవ్ సక్సేనా(2019), రూ. 3600 కోట్ల వివిఐపి హెలికాప్టర్ ఒప్పందం కేసులో మనీలాండరింగ్, బ్యాంక్ మోసంకు పాల్పడినందుకు దుబాయ్‌లోని వ్యాపారి రాజీవ్ సక్సేనాను అరెస్టు చేశారు. క్రిస్టియన్ మైఖేల్‌తో పాటు నిందితుడైన రాజీవ్ సక్సేనాను ఈడి 2019 జనవరిలో అరెస్టు చేసింది. ఈడి అరెస్టు చేయకముందే ఆయనని యుఎఈ డిపోర్ట్ చేసింది. రవి పుజారి(2020), పరారీ నేరస్థుడు రవి పుజారిని ఫ్రాన్స్ గుండా సెనెగల్ నుంచి బెంగళూరుకు 2020 జనవరిలో రప్పించారు. 97 కేసులలో ముద్దాయి అయిన ఆయనను బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంచారు. హత్యలు మొదలుకుని అక్రమ వసూళ్ల కేసుల వరకు అనేక కేసులు ఆయనపై ఉన్నాయి. తహవ్వూర్ హుస్సేన్ రాణా(2025), ముంబై ఉగ్రదాడుల కేసులో నిందితుడైన తహవ్వూర్ రాణా(64)ను గురువారం అమెరికా నుంచి ఇండియాకు విజయవంతంగా రప్పించారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం సాయంత్రం 6.30కు ఆయన దిగారు. 26/11 దాడులలో ఆయన కీలక నిందితుడు. ఇండియాకు అప్పగించొద్దంటూ ఆయన చివరి వరకు చేసిన న్యాయపోరాటం విఫలం కావడంతో జాతీయ పరిశోధన సంస్థ, పరిశోధన, విశ్లేషన విభాగం బృందం ఆయనను తీసుకొచ్చింది. ఢిల్లీలోని పాటియాల హౌస్ కోర్టు బయట భద్రత పెంచారు. ఆయనను త్వరలో కోర్టులో ప్రవేశపెడతామని అధికారులు తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న రైల్వే స్టేషన్, రెండు లగ్జరీ హొటళ్లలో విధ్వంసదాడులకు పాల్పడ్డారన్నది తెలిసిన విషయమే. పాకిస్థానీ ఉగ్రవాదులు అరేబియా సముద్రం గుండా ముంబైలోకి చొరబడి దాదాపు 166 మందిని చంపేశారు. దాదాపు 60 గంటలపాటు తెగించి దాడులు చేశారు. ఈ దాడి ప్రధాన కుట్రదారు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ అలియాస్ దావుద్ గిలానీ అనే అమెరికా పౌరుడితో రాణాకు సంబంధాలున్నాయి.

# నితిశ్ కుమార్ కు డిప్యూటీ సిఎం



బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ను డిప్యూటీ ప్రధానిగా చేయాలని, ఇది తన వ్యక్తిగత అభిప్రాయం అని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఒక ప్రకటన చేశారు. ఎన్డీఏ కు నితిశ్ కుమార్ చేసిన కృషి అపారమైనదని చౌబే అన్నారు. చౌబే ఇది పూర్తిగా తన వ్యక్తిగత అభిప్రాయం అని ప్రకటించినా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఇటువంటి ప్రకటన చేయడం ఆశ్చర్యం కల్గించింది. నితిశ్ కుమార్ వరుసగా ఐదోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాగా, నితిశ్ కుమార్ కు ముఖ్యమంత్రిగా గౌరవంగా సాగనంపాలనే బీజేపీ వ్యూహంలో భాగంగానే ఈ ప్రకటనను భావిస్తున్నారు. నితిశ్ కుమార్ ఎన్డీఏకు చేసిన కృషి గొప్పదని, సంకీర్ణంలో ఆయన మోదీకి బలమైన అండగా నిలిచారని, ఆయనను డిప్యూటీ సీఎం చేయాలన్నది తన వ్యక్తిగత కోరిక అని అశ్విని కుమార్ చౌబే మీడియాతో అన్నారు. అదే జరిగితే, బాబు జగ్జీవన్ రామ్ తర్వాత ఆ పదవిని అధిష్టించిన బీహార్ భూమి పుత్రుడు కాగలడని చౌబే అన్నారు.గతంలోనూ ఇలాంటి ప్రతిపాదనలు వచ్చాయి. నితిశ్ కుమార్ ఉపరాష్ట్రపతి కావాలని కోరుకుంటున్నారని, దివంగత నేత సుశీల్ కుమార్ మోడీ పేర్కొన్నారు. ఆ అత్యున్నత రాజ్యాంగ పదవికి తన పేరు పరిగణించకపోవడం వల్లే ఆయన 2022లో ఎన్డీయే నుంచి వైదొలగారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025 నవంబర్ లో జరుగనున్నాయి. బీజేపీ, జేడీయూ ఈ సారి ఎన్నికల్లోనూ కూటమిగా పోటీ చేయనున్నాయి. మిగతా పార్టీలు అధికారంకోసం పోటీ పడుతున్నాయి. నితిశ్ కుమార్ ఆధ్వర్యంలోని 36 మంది సభ్యుల కేబినెట్ లో బీజేపీ మంత్రులు 21 మంది, జేడీయూ సభ్యులు 13 మంది ఉన్నారు. గత వారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నితిశ్ కుమార్ తో బీహార్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చించారు.

# కొండపల్లి బొమ్మల ఔన్నత్యం చాటాలి

## భావితరాలకు అందుబాటులో సృజనాత్మక సంపద

## జిల్లా కెలక్టర్ లక్ష్మిశ వెల్లడి

విజయవాడ : హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా.. వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ తెలిపారు. గురువారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని.. భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు- తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు- తెలిపారు. బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొనికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు-గా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మిశ వివరించారు. కొండపల్లిలో పర్యటించే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

# పోలీసులు అదుపులో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

గుంటూరు : వైసీపీ పార్టీ మాజీ ఎంపీ గోరెంట్ల మాధవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ సతీమణి భారతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి నిందితుడిగా ఉన్న చేబ్రోలు కిరణ్‌ను అందుపులోకి తీసుకున్నారు. ఇక అదుపులోకి తీసుకుంటున్న సమయంలో మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తున్న సమయంలో గోరెంట్ల మాధవ్ పోలీసు వాహనాన్ని వెంబడిస్తూ, ఆ వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గోరంట్ల మాధవ్ చేయి చేసుకునే ప్రయత్నం, అలాగే ఎస్కార్ట్ వాహనాన్ని అడ్డగించడం వల్ల పోలీసుల విధులకు ఆటంకంగా భావిస్తూ ఆయనపై కేసు నమోదు చేసినట్లు- సమాచారం. ఈ ఘటనతో గుంటూరు జిల్లాలో కొంత ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎంపీ మాధవ్‌ను అరెస్ట్ చేయడం రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ స్పందించారు. యూట్యూబ్ ఛానెల్ లో కిరణ్ మాజీ సిఎం భార్యపై అసభ్యకరంగా మాట్లాడాడని, దీంతో అతన్ని అరెస్టు చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం నాలుగు కేసులు కిరణ్ పై ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు.

# బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన

హైదరాబాద్ : బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

# నైతిక విలువుల గురించి మాట్లాడితే ఉలిక్కిపాటు

## ఎమ్మెల్యే సంజయ్‌పై జీవన్ రెడ్డి కామెంట్స్

జగిత్యాల : రాజ్యాంగ నైతిక విలువల గురించి తన అభిప్రాయాలు వెల్లడించగానే, ఎమ్మెల్యే సంజయ్ ఉలిక్కి పడటం ఆశ్చర్యంగా ఉందని మాజీఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మా తాతలూ, తండ్రులూ కాంగ్రెస్‌లో ఉండేవారు అంటూ చెప్పేవారు. కానీ మీకు అనుకూలంగా పరిస్థితులు లేకపోతే తిరుగుబాటు చేసి పార్టీకి వ్యతిరేకంగా నడవడం నిజమైన సిద్ధాంతమా? అంటూ ప్రశ్నించారు. చొక్కారావు గారు కాంగ్రెస్‌ను వీడి కరీంనగర్ నుంచి జనతా పార్టీ తరఫున పోటీ చేశారు. ఇప్పుడు మీకు అవకాశమైతే కాంగ్రెస్, లేదంటే మరో పార్టీ...ఇదేనా రాజకీయం అని నిలదీశారు. ఎమర్జెన్సీ సమయంలోనూ కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా నిలిచిన కొద్దిమందిలో తానొకడినని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 14 పంచాయతీ సమితుల్లో 13 మంది అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరినా, తాను ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తన విధానం పాటించానని తెలిపారు. టీడీపీలో రామారావుతో విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాను. పార్టీ ఆదేశాల మేరకు 2008లోనే కేసీఆర్‌పై ఎంపీగా పోటీ చేశాను. 2014లో ఉమ్మడి కరీంనగర్ నుంచి ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు. ప్రతిపక్ష అభ్యర్థిగా ఉన్నా, జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు. వారి రుణం నేను జీవితాంతం మరిచిపోలేనని చెప్పారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే నా ధ్యేయం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కావాలని జీవన్ రెడ్డి అన్నారు.

# పవన్ తనయుడు కోలుకుంటున్నాడు

## అంతా మా కులదైవం ఆంజనేయుడి కరుణ

## ఎక్స్ వేదికగా చిరంజీవి వెల్లడి

హైదరాబాద్ : సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. గురువారం సింగపూర్‌లో చిరంజీవి మాట్లాడుతూ.. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. మార్క్ శంకర్ కోలుకోవాలని.. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటు-ంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటు-ంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. సింగపూర్‌లో పవన్ కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు- చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది.దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు- పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

## కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్దంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు



### వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి

న్యూఢిల్లీ : ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

## నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేడు కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు హాజరు

కడప : ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు.. కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.




## నకిలీ విత్తనాలతో జాగ్రత్త


### గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

నిజామాబాద్ : ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేం దుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం తో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండిం చిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది.

## చివురించిన చేతికర్ర

### క్రీస్తు సందేశం

పూర్వకాలంలో దేవుడు ప్రజలతో మాట్లాడేవాడట. అలా మాట్లాడేది కేవలం తన స్వరంతోనే గాక, చేష్టలతో కూడా! ఆయా సంఘటనల్లో తనవైన నిర్ణయాలను, ఆదేశాలను తెలియజేసేవాడట. అలాగే బైబిల్ పూర్వ నిబంధనలో ఆరోను పెద్దరికాన్నీ, అర్చకాధిపత్యాన్నీ నిర్ణయించడానికి ఓ సంఘటన జరిగింది. అదే 'బాగా ఏండిపోయిన చేతికర్ర మళ్లీ చిగురించడం'. దానిని దైవ నిర్ణయంగా భావించి అక్కడివారంతా ఆ చేతికర్ర గలవాణ్ని పూజాధికారిగా అంగీకరించడం విశేషం. క్రీస్తుకు ముందు 1500 సంవత్సరాల కిందట జరిగిన కథ ఇది. ఆరోను ఎవరో కాదు, ప్రజల్ని ఈజిప్ట చెరలోంచి బంధ విముక్తుల్ని చేసి విడిపించి తెచ్చిన మహానాయకుడు మోషే సోదరుడు. అతనికి ఒక అక్క కూడా ఉంది. ఆమె పేరు మిరియాం. ఆరోను ఇశ్రాయేలీయ పన్నెండు గోత్రాల్లో ఒక గోత్రానికి పెద్ద. ప్రజలను ఆధ్యాత్మికంగా నడిపించడంలో మోషేకు సహకరించిన వ్యక్తి. ఆరోనుకు మరో పేరు అహరోను. కాంతిదాయకుడు అని, కొండంత బలవంతుడు అని ఆ పేరుకు అర్థం. ఆరోను పూజారి నియమాలకు సంబంధించిన వాడు, నిష్ఠాగరిష్ఠుడు. అయితే తన పూజారి పదవిని నిర్ధారించేది దేవుడే! ప్రజల్లో అప్పటికే ఈ అన్నదమ్ముల (మోషే, ఆరోను) నాయకత్వంపై గొణుగుడు ప్రారంభమైంది. ఇద్దరి మధ్యా పోటీ చాపకింద నీరులా ప్రవహించింది. ఆ నేపథ్యంలో పన్నెండు గోత్రాల వారూ తమ తమ చేతికర్రలు మందిరంలో ఉంచాలి. దేవుడు ఏ గోత్రపు నాయకత్వాన్ని ఆశీర్వదిస్తాడో ఆ వ్యక్తి చేతికర్ర చిగురులెత్తి పుష్పించాలి. అలా చిగురించిన చేతికర్ర గలవాడిని అందరూ పూజాధికారిగా అంగీకరిస్తారు. దేవుడి ఆశీర్వాదంతో ఆరోను చేతికర్ర చివురించింది, పుష్పించింది, ఫలించింది కూడా! మహోత్సవంతో ప్రజలంతా ఆరోనును దైవార్చకుడిగా గౌరవించారు.



ఆధ్యాత్మికం

## విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న తుమ్మనపల్లి శ్రీనివాసరావు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గురువారం క్షీరాదివాస హోమం, కలశ స్థాపన, ఫల పుష్పాదివాసం, విగ్రహ మూర్తులకు పంచామృతాభిషేకంతో పాటు పలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చనాలతో పూర్ణకుంభం స్వాగతం పలికారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, ఆలయ ధర్మకర్త మండలి మున్ననూరు గోవిందరావు, గాండ్ల అంజయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేశం, రావుల శ్రీనివాస్ గౌడ్, ఇజ్జగిరి శ్రీనివాస్, పారునంది జలపతి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కొలిపాక స్వామి, రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్, సుధగొని పరుశరాములు గౌడ్, నాంపల్లి ఆంజనేయులు, బుర్ర వెంకటేష్ గౌడ్, సుధగొని శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి రమేష్, సాగర్, నిస్సార్, సందీప్ మహిళలు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారం అంజన్న ఆలయంలో చోరీ......!



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం శివారులోని ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది.గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తలుపు తాళాలు పగుల గోట్టి ఆలయంలోకి ప్రవేశించి హుండీలను పగులగొట్టి దాదాపు 15 వేల వరకు నగదు,10 తులాల వెండిని దొంగలించుకొని పోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆలయానికి చేరుకుని పరిశీలించి ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**- పట్టుకున్న నగదు 24.900 వేల రూపాయలు**

**ధర్మారం,ఏప్రిల్, 10 (ది క్రైమ్ న్యూస్ ):** ధర్మారం మండల కేంద్రంలో పేకాట స్థావరం పై దాడి చేసిన పోలీసులు నలుగురు దొరికారు ఒకరు పరారీలో ఉండగా 24.900 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకోగా మరొకరు పారిపోయినట్టు ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు వారి వద్ద నుండి నగదు 24,900 వేల రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పట్టుకున్న పోలీసులు ఏ ఎస్ఐ అబ్దుల్ జలీల్, హెడ్ కానిస్టేబుల్ జి. భూమయ్య, కానిస్టేబుల్స్ మధుసూదన్ రెడ్డి, రజినీకాంత్, నరేందర్ ఉన్నారు.

## వంటగ్యాస్ డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**- బిల్లకంటి సూర్యం సిపిఐ ఎంఎల్ -మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**






**మహబూబాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10(ది క్రైమ్ న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ సిలిండర్ మరియు డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంద) బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం గాంధీ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ వచ్చినాటి నుండి అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41% తగ్గిన మన భారతదేశంలో వంటగ్యాస్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి పేదా, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కార్మిక వర్గం సాధిస్తున్న హక్కులను కాలు రాసే విధంగా కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అలానే వ్యవసాయ రైతులకు నూతన వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకురావడం కోసం మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు ఈ అధిక ధరల వలన ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని దీనితో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ,పెంచిన వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండలం నాయకులు జక్కుల యాకయ్య బయ్యారం టౌన్ నాయకులుగుర్రం పూర్ణ భక్తుల ధనంజయ జల్లి వెంకన్న గండు గుట్టయ్య ,నాగయ్య నరసింహారావు భక్తుల కృష్ణ, రాముడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలి

**◆ 46 లక్షలతో నిర్మించిన నవ జాత శిశు కేంద్రం ప్రారంభం ◆ 55 లక్షలతో 40 పడకల ప్రత్యేక వార్డు ఏర్పాటు ◆ 12 లక్షలతో ఆసుపత్రిలో మెకానైజడ్ లాండ్రీ సిద్ధం ◆ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ఐఓసిఎల్ సౌజన్యంతో 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, 55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు, 12 లక్షలతో కొనుగోలు చేసిన మెకానైజడ్ లాండ్రీ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్ , 2 డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ , సక్షన్ అపారేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యూర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారని కూడా కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మనం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700 కు పెరిగిందని, మన దగ్గరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు చేయాలని అన్నారు.పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ మధ్యలో ఈ ఆసుపత్రిలో 2 డి ఎకో సేవలు కూడా అందుబాటులో వున్నాయి, కావున ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామణరావు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, మరియు అన్ని రకాల శాస్త్ర చికిత్సలు, అన్ని రకాల పరీక్షలు మొదలగు సౌకర్యాలు ఈ జిల్లా ఆస్పత్రిలో నిర్వహించబడుతున్నాయని ప్రజలు ఈ సౌకర్యాలను పూర్తిస్థాయిలో ప్రజలు, ఇప్పటినుండి నవజాత శిశువులకు కూడా అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వీటిని ప్రజలు





వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల రణభేరిని జయప్రదం చేయాలి..

**• ఈ నెల 13న చలో హైదరాబాద్.. • రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్**

**శామీర్ పేట, ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్) :** మున్నూరుకాపుల రణభేరిని జయప్రదం చేయాలని గోడపత్రాలను ఆవిష్కరించారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మున్నూరుకాపు సంఘం మండల కమిటీ అధ్యక్షులు కటికం రాజు పటేల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపుల రణబేరి చలో హైదరాబాద్ గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్? ఉగ్గే శ్రీనివాస్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. మున్నూరుకాపు సంఘం సమస్యలపై ఈ నెల 13న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మున్నూరుకాపుల రణభేరి ని జయప్రదం చేయాలని అందరికి



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, మండల కమిటీ ఉపాధ్యక్షులు సింగం జైహింద్ పటేల్ కోశాధికారి సింగం భాగయ్య పటేల్, సలహాదారులు దోసకాయల వెంకటేష్ పటేల్, లక్ష్మాపూర్ సంఘం అధ్యక్షులు లగిశెట్టి దయానంద్ పటేల్, ప్రధాన కార్యదర్శి క్యాతం రవి పటేల్, మాజీ అధ్యక్షులు వట్టెం భాస్కర్ పటేల్, కుల పెద్దలు సింగం నర్సయ్య పటేల్, సింగం కృష్ణ పటేల్, సింగం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు పరమేష్, వట్టెం వేణు గోపాల్, సింగం సత్తయ్య, వట్టెం శ్రీనివాస్, మల్లేష్, సింగం సుజిత్ పాల్, వట్టెం భాను, జయాల పాండు, సింగం భాస్కర్, సింగం సుజిత్ పాల్, వట్టెం భాను, జయాల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.. అర్హులైన రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలి

**- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ - రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు సౌకర్యాలు కల్పించాలి - ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ .. - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.. - వేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**







**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి గురువారం జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు. నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు ఎండాకాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను రైతులకు కల్పించాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు, ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడు బానోత్ గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి కుటుంబం కడుపునిండా భోజనం చేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, నెల్లికుదురు తాసిల్దార్ రాజు, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రేషన్ బియ్యం 90 శాతం పంపిణీ పూర్తి

**• సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన • పెద్ద కల్వల గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ మాసం 90 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేశామని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రాజేశ్వరి - రవి నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 90 శాతం వరకు రేషన్ పంపిణీ పూర్తయిందని, సాధారణంగా ప్రతి నెల 15 నుంచి 20వ తారీఖు వరకు రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ నెల సన్న బియ్యం పంపిణీ చేయడంతో నాలుగో తారీఖు ప్రారంభిస్తే నాలుగు రోజులలో 90 శాతానికి పైగా పూర్తయిందని ,సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని అన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగేదని, నేడు సన్న బియ్యం ప్రజలు చాలా సంతోషంతో



తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**• ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి • ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్, 2025 నా నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని గురువారం ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, కె. విశ్వనాథ్, తాళ్లపల్లి లక్ష్మణ్ లు మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు.ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ ,కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.



నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారని,కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు,ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, మార్వాడి సుదర్శన్, బాలసాని రాజయ్య, బాపన్న , వెల్తురు సదానందం, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, కొలిపాక రవీందర్, నారా వినోద్, బొడ్డుపల్లి రవి, ఎరుకల రాజన్న, కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధర పెంచి ప్రజలపై భారం వేయొద్దు

**• సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వంటగ్యాస్, డీజల్ పెట్రోలు ధరల పెంపునకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ అంబెడ్కర్ విగ్రహం ముందు కట్టెలపోయి పైన చాయ్ చేసి నిరసన తెలియజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్లపై రూ.50 పెంచడం దారుణమని విమర్శించారు. దేశ ప్రజలపై పెనుభారం పడుతుందని పేద ప్రజలను దోచి బడ కార్పొరేట్ శక్తులకు ఆదాని ,అంబానీ లాంటి వారికి దోచిపెట్టడమే అవుతుందని దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతోపాటు, మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి ఆ ఫలితాలను అందించాలని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలనీ, దీనికోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతోపాటు, ఆ సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల



రూపాయలు రాయితీలిస్తూ, రాష్ట్రంలోని వినియోగదారులపై ఏటా రూ.400 కోట్ల భారం మోపుతున్నదని విమర్శించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ధరలను తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులుజి. జ్యోతి, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, శ్రీనివాస్ రెడ్డి, శివాజి, సందీప్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రక నిర్ణయం..

**• మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయండర్ రెడ్డి**

**శామీర్ పేట, ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్) :** రేషన్ కార్డు లబ్ధి దారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన చారిత్రక నిర్ణయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ యోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. గురువారం తూంకుంట మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా నేడు మేడ్చుల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపల్ లోని బాబా గూడా లో లబ్ధి దారుడి ఇంట్లో ఏర్పాటు చేసిన భోజనం కార్యక్రమంలో, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చుల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మేడ్చుల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయండర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, శామీర్ పేట్ మండల్ ఎం ఆర్ ఓ యాదగిరి రెడ్డి, తూంకుంత మున్సిపాలిటీ కమిషనర్ వెంకట వేణుగోపాల్, మేడ్చుల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చుల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఏ) బర్, భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చుల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, శామీర్ పేట మండల్ అధ్యక్షులు వైస్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,





# మట్టి తరలింపునకు పకడ్బందీ మార్గదర్శకాలు రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఇతర వాణిజ్య అవసరాలకు మట్టి తరలింపు కోసం పగడ్బందీ మార్గదర్శకాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మట్టి తరలింపు విధివిధానాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరుల నుంచి మట్టి తరలింపుకు పకడ్బందీ విధానం తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాణిజ్య అవసరాలు గమనిస్తూనే పర్యావరణాన్ని సంరక్షించే విధంగా పాలసీ రూపకల్పన ఉండాలని, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు, సమన్వయంతో అందరికీ ఉపయోగపడే విధంగా పాలసీ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, ఉప సంచాలకులు మైనింగ్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిందని

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**





**శామీర్ పేట కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లలు పారదర్శకంగా, అవినీతి రహితంగా, సులువుగా, తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని గురువారం నుండి అమలు పరుస్తున్న ప్రక్రియను మేడ్చుల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారీకి అనుకూలమైన తేది, సమయాన్ని వెబ్ సైట్ లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేష్టన్లకు వచ్చే విధంగా ప్రభుత్వం వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కొన్ని సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ద్వారా నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని కలెక్టరు వివరింగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఈరోజు ఎన్ని స్లాట్ లు బుక్ అయ్యాయని కలెక్టరు సబ్ రిజిస్ట్రారర్ ను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏలా జరుగుతుందని ఆన్ లైన్ లో క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెబ్ సైట్ మాడ్యూల్స్ ను ఆన్ లైన్ ప్రక్రియలో దశల వారిగా ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ ఫోటో, స్కానింగ్ చేసే విధానాన్ని కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దారు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**జమ్మికుంట ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలమునకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం క్రింద వచ్చిన (233) చెక్కులను హుజూరాబాద్ నియోజక వర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా హుజూరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో పంపిని జరుగును అని, లబ్ధిదారులందరికి భోజన సదుపాయము కూడ కల్పించినట్లు జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుక



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరిరవీంద్రచారి జన్మదినవేడుకలను గురువారం నాయకులు ఘనంగా నిర్వహించారు. పల్లెమీద ఏర్పాటు చేసిన బారి కేకును రవీంద్ర చారి కోయగా నాయకులు కేక్ తినిపించి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, బండి మల్లేశం, గుడాల మహెందర్, కనకం అశోక్, మందల బక్కా రెడ్డి,బుర్ర శ్రీధర్ గౌడ్, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, తమ్మిశెట్టి రాజేష్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, రేమిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా పోలీసు స్కూలు ప్రారంభించిన సీఎం..

**- కృతజ్ఞతలు తెలిపిన హెూంగార్డ్ జిల్లా అధ్యక్షులు జన్ను జంపయ్య..**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కార్పొరేట్ స్కూల్ లతో సమానంగా అన్ని రకాల వసతులు కల్పిస్తూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం శాంతిభద్రతలను పరిరక్షిస్తున్న హెూంగార్డు నుండి స్థాయి వరకు వారి పిల్లలకు మంచి విద్యను అందించాలని సంకల్పంతో గురువారం హైదరాబాదులోని మంచిరేవులలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా పోలీసు స్కూలు ప్రారంభించడం జరిగింది ఇందులో హెూంగార్డుల పిల్లలకు అవకాశం కల్పించి నందుకు తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుప్పాల. అశోక్ మరియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్ను జంపయ్య, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బంక శీను, తదితరులు ముఖ్యమంత్రి కి డీజీపీ కి అడిషనల్ డీజీ హెూంగార్డ్స్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ద

## ఈ వ్యాధులను తరిమికొట్టే సీతాఫలం.. ఆకులు కూడా అమృతమే!



సీతాఫలాన్ని ఆంగ్లంలో "కస్టర్డ్ యాపిల్" అంటారు . ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న భారత ఉపఖండంలో ప్రసిద్ధి చెందిన పండు. సీతాఫలం మాత్రమే కాదు, దాని ఆకులు కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. దీని ఆకులను ముఖ్యంగా ఆయుర్వేదంలో చాలా ఉపయోగకరంగా భావిస్తారు. ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలను నయం చేస్తుంది. మీరు సీతాఫలం ఆకులను జ్యూస్, డికాక్షన్ లేదా టీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సీతాఫలం ఆకులు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయో తెలుసుకుందాం. సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు: సీతాఫలం ఆకుల్లో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, ఫైబర్, కాల్షియం కూడా ఉన్నాయి. ఇందులో చాలా యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీరాన్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. శరీరంలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందించే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. డయేరియా సమస్య నుండి ఉపశమనం: సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలు నయమవుతాయి. సీతాఫలంలో టానిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అతిసారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ఆకులో ఉండే పీచు అజీర్ణ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం: సీతాఫలం ఆకుల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. చర్మానికి మేలు చేస్తుంది: సీతాఫలం ఆకులు చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇందులోని విటమిన్ సి చర్మానికి పూర్తి పోషణను అందిస్తుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మానికి పోషణను అందిస్తాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దద్దుర్లు, మొటిమల వంటి చర్మ సమస్యల నుండి ఉపశమనం పొందుతాయి. క్యాన్సర్ నుండి రక్షిస్తుంది: సీతాఫలం ఆకుల్లో క్యాన్సర్ నిరోధక శక్తి ఉందని చాలా అధ్యయనాలు కనుగొన్నాయి. సీతాఫలంలో ఉండే ఫైటోకెమికల్స్ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి మరియు విటమిన్ ఎ పోషకాలు క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో సహాయపడతాయి.

## పుట్టగొడుగులు తింటే యూరిక్ యాసిడ్ పెరుగుతుందా? ఎలాంటి కూరగాయలు తీసుకోవాలి?

ఎలివేటెడ్ యూరిక్ యాసిడ్ ఈ రోజుల్లో సాధారణ సమస్యలలో ఒకటిగా మారుతోంది. ఇది జీవక్రియ రుగ్మత, దీనిలో శరీరం ప్యూరిన్‌లను జీర్ణించుకోలేకపోతుంది. అవి ఎముకలలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. ఇది చేతులు, కాళ్లు, మణికట్టు చుట్టూ పేరుకుపోతుంది. తరువాత గౌట్ సమస్యలను కలిగిస్తుంది. ఇలా శరీరంలో ప్యూరిన్స్ పెరగడం వల్ల ఎముకల్లో ఖాళీలు ఏర్పడి వాపులు వస్తాయి. దీంతో కీళ్లలో దృఢత్వం, నొప్పి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో ప్యూరిన్ పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇంతకీ మష్రూమ్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ పెరుగుతుందో లేదో తెలుసుకుందాం? పుట్టగొడుగులలో యూరిక్ యాసిడ్ పెంచడానికి పని చేసే ప్రొటీన్లు మంచి మొత్తంలో ఉంటాయి. ఇది మీ ఎముకలలో పెరగడం మొదలవుతుంది. వాపు పెరుగుతుంది. నిజానికి, మీరు పుట్టగొడుగులను తిన్నప్పుడు శరీరం వాటిని జీర్ణం చేస్తుంది. ప్యూరిన్లను విసర్జిస్తుంది. ఈ ప్యూరిన్ ఎముకలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. అడపాదడపా నొప్పిని కలిగించే సమస్యను సృష్టిస్తుంది. మీరు ప్రోటీన్ అధికంగా ఉండే ఇతర ఆహారాలను తిన్నప్పుడు ఈ నొప్పి తీవ్రమవుతుంది. అందుకే యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే లేదా మీకు గౌట్ సమస్య ఉంటే పుట్టగొడుగుల వినియోగాన్ని నివారించండి. మీ యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే, మీరు పుట్టగొడుగులకు బదులుగా అధిక ఫైబర్ ఫుడ్స్ తినవచ్చు. వోట్స్, గంజి, నారింజ వంటి పండ్లు వంటివి. ఇది కాకుండా మీరు ఈ సమస్యలో చాలా ఉపయోగకరంగా ఉండే మొలకెత్తిన ధాన్యాలను కూడా తీసుకోవచ్చు. ఈ పరిస్థితులన్నింటిలో మీరు పుట్టగొడుగులకు బదులుగా ఈ ఆహారాన్ని తినాలి. ఇది కాకుండా మీరు ఆకుకూరలు, పసుపు వంటి వాటిని తీసుకోవాలి. ఇది కాకుండా మీరు చియా గింజలను తినవచ్చు. గోరువెచ్చని నీరు తాగవచ్చు. ఈ పదార్థాలు యూరిక్ యాసిడ్ తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ,షాదీముభారఖ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ... నిరుపేదలకు వైద్య సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవీయకోణంలో ఉదారతను చాటుతూ వివిధ వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ నిధులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్లకు సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ కింద 12వ విడుతలో 77,83,700 రూపాయలు మంజూర కాగా తిమ్మాపూర్ మండలానికి చెందిన 84 మందికి మంజూరైన 21,84,500 రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు 87 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు చేస్తున్నట్లు తెలిపారు. మానకొండూర్ మండలంలో 109 మందికి 27, 51,000 రూపాయలు, శంకపట్నం మండలంలో 50 మందికి 11,56,500 రూపాయలు, గన్నేరువరం మండలంలో 40 మందికి 10,40,000 రూపాయలు, బెజ్జంకి మండలంలో 46 మందికి 14,14,500 రూపాయలు, ఇల్లంతకుంట మండలంలో 67 మందికి 17,32,000 మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంటకు చెందిన బోయిని సంపత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాళ్లు చితికిలబడి మంచానికే పరిమితం కాగా ఇచ్చిన హామీ మేరకు 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల బ్యాటరీ బైక్ ను సంపత్ కు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, బుదారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, కె.సంపత్, ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, బానాల కరుణాకర్, ఎలుక శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్ , గోనెల మొండయ్య, బుర్ర అశోక్ తోపాటు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో కలెక్టర్, ఎమ్మెల్యే సహపంక్తి భోజనం...!

**• ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి**

**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం వంకాయ గూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన చలిగంటి మమత-గణేష్ దంపతుల ఇంట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణలతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పథకంపై దంపతులిద్దరి అభిప్రాయాలు తెలుసుకున్న అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... ఇప్పటి వరకు చౌకధరల దుకాణాల్లో దొడ్డు బియ్యం పొందిన రేషన్ దారులు ఇప్పుడు సన్న బియ్యంతో సంతోషం వ్యక్తం చేస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకంపై ఆదరణ లభిస్తోందన్నారు. నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని చేపట్టిందని పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లు తమ ఇంట్లో భోజనం చేయడంపై మమత-గణేశ్ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.



# మాదకద్రవ్యాల నియంత్రణ సమాజ రక్షణకు సమిష్టి బాధ్యత

**• యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: తొర్రూరు సీఐ గణేష్**

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటి. యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరు పై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ హాజరయ్యారు. సీఐ గణేష్ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుంది. ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. యువత, ముఖ్యంగా విద్యార్థులు, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలి. కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలి" అని సూచించారు. ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ, "ఇటీవల మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెరుగుతోంది. యువత డిప్రెషన్, ఒత్తిడి వంటి పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వారికి మానసికంగా సహాయం చేయడం, సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజ బాధ్యత" అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలి. స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం, జాగ్రత్త పెంచాలి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ సేవలు అవసరం. మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు, సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలి. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి, అధ్యాపకులు శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, వాల్య నాయక్, సునీల్, అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక, రజిత తోపాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**ధర్మపురి, ఏప్రిల్ 10, (ది క్రైమ్ న్యూస్):** గురువారం రోజున ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలను రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70% పూర్తయిందని ఇంకా 30% పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారుకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధన్, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో డి సి హెచ్ ఎస్ రామకృష్ణ, హెల్త్ సూపర్ డెంట్ రవి, కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు

◆ రూ.46 లక్షలతో నిర్మించిన నవజాత శిశు కేంద్రం ప్రారంభం ◆ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఐఓసిఎల్ సౌజన్యంతో రూ. 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, రూ.55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు, రూ.12 లక్షలతో కొనుగోలు చేసిన మెకానైజడ్ లాండ్రీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక అధికారులతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. రూ. 3 లక్షలతో రోగుల సౌకర్యార్థం 5 ఒపి కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్, 2 డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్, సక్షన్ ఆపరేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యూర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రసవాల సంఖ్య నెలకు 200 కు పైగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700 కు పెరిగిందని, రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహిఇస్తున్నామని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిని నిత్యం తనిఖీ చేసి వైద్య సేవలు మెరుగ్గా అందేలా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు నూగిళ్ల మల్లయ్య, భూషణ్వేనా సురేష్ గౌడ్, భూతగడా సంపత్,ఉప్పు రాజు,కడర్ల శ్రీనివాస్, కూర మల్ల రెడ్డి, బండారు రామూర్తి, సందవేనా రాజేందర్, సయ్యద్ మస్రత, బొడ్డుపల్లి శ్రీనివాస్, జెగదీష్, అంబ్రెష్, శ్రీకాంత్, ఏడల్లి శెంకర్, సుధాకర్ రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.





# మళ్ళీ రోడ్డెక్కి పోరాటం చేస్తాం...





**జమ్మికుంట ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దళితబంధు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టలని స్థానిక జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, జమ్మికుంట ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే మొదలుపెట్టాలని వినతిపత్రం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబందు విషయంలో కొంచం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర గతంలో రోడడెక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళితబందు మంజూరు చేయాలనీ జనవరి 27న ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ నుండి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసింది అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలుట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ సరిగోమ్ముల విజయ్ అకినపల్లి శిరీష ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ప్రజల త్రాగునీటికి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేస్తున్నం: ప్రభుత్వ విప్ అడ్లూరి

**ధర్మపురి, ఏప్రిల్ 10, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గ ప్రజల త్రాగునీటికి శాశ్వత పరిష్కారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించి కమలాపూర్ ఇందిరమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన, చిల్డ్రన్స్ పార్కులను పరిశీలించి అమృత్ నల్ల పైప్ లైన్ పనులను ప్రారంభించి జరుగుతున్న పనులపై వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తలాపున గోదావరి ఉన్న ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. కానీ నేను గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో ధర్మపురి మున్సిపల్ లో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమావేశమై చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది జరిగేది ధర్మపురి ప్రజలకే అని కాబట్టి దాని నిర్వహణకు కొత్త మోటార్ల కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఆయన వివరించారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు బోలి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి ధర్మపురి ప్రాంతానికి నీటిని ఇచ్చే ఆలోచన చేసినప్పటికీ గత ప్రభుత్వ పాలకులు మిషన్ భగీరథ పథకం అని దాన్ని పక్కకు పెట్టడం జరిగిందని తెలిపారు. ధర్మపురి మున్సిపల్ లో గాని ధర్మపురి నియోజకవర్గంలో గానీ త్రాగు నీటికి ఎక్కడ ఇబ్బంది కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, దాని కొరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రామగిరి మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్10:** రామగిరి మండలంలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అధ్యక్షతన బిజెపి పార్టీ క్రియాశీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మండలంలోని ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. తెలంగాణలో రాబోయేది తెలంగాణ ప్రభుత్వమని ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకుగురి చేసిన భయపడద్దని కార్యకర్తలందరికీ బిజెపి పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారు. రేపటి రోజున వాళ్లకు తగిన గుర్తింపు లభిస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి గ్రామ గ్రామాన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాల గురించి పార్టీ చేస్తున్న దేశాభివృద్ధి గురించి ప్రచారం చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించడమే మా లక్ష్యం అని కార్యకర్తల్లో జోష్ నింపారు. త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బీజేపీ కార్యకర్త వార్డు మెంబర్ మోదులుకొని జడ్పిటిసి స్థాయి వరకు పోటీ చేయాలనీ పోటీ చేసినవారిని గెలిపించడమే బిజెపి పార్టీ ముందున్న మొదటి లక్ష్యమని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు, మహిళా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి, బిజెపి నాయకులు కొత్త కమలాకర్, కృష్ణ, ఇరుగురాళ్ల సంపత్, చిదురాల శివ, కందులమహేష్, నాంసాని మహేష్, బత్తిని శివకుమార్, రంజిత్ కుమార్, గసిరెడ్డి నాగరాజు,ముక్కెరమణికంఠ,కలికోటరమణచారి,మైదంసందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో ఘనంగా హెూమియోపతి దినోత్సవం

◆ హెూమియో వైద్యంతో మొండి వ్యాధులు నయం: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్






**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** సూక్ష్మమైన హెూమియోపతి గులికతో అనితరసాధ్యమైన మొండి వ్యాదులు సైతం తగ్గించవచ్చునని, తను ఇంగ్లీష్ వైద్యునిగా ఉన్నా హెూమియోపతి వైద్యంపై అవగాహన ఉండటంతోనే, తన భార్య డాబీ ఉమా మురళి నాయక్ ను హెూమియోపతి వైద్యం చదివించి డాక్టర్ను చేశానని, మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గురువారం నాడు హెూమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ హానీమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా హెూమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని హెూమియోపతి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ స్టేడియం లో నిర్వ హించిన కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల సమాజంలో వింత పోకడలతో పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామని, తద్వారా చిత్ర విచిత్రమైన కొత్త వ్యాధులు వస్తున్నాయని ఆ క్రమంలో హెూమియోపతి వైద్యం పాత్ర కీలకంగా మారిందని అన్నారు. హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఏప్రిల్ 10 హెూమియోపతి దినోత్సవాన్ని మొదలుకొని 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు జరుపుతున్నట్లు, వివిధ జిల్లాల్లో హెూమియోపతి వైద్య శిబిరాలు మరియు వైద్యం పట్ల చర్చ గోస్టులు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హెూమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ సామ్యూల్ హనుమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా పాల్గొన్న స్థానికులకు, ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతోపాటు నిర్వాహకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల్లిన ఆహారాన్ని అమ్ముతున్న తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌కు జరిమానా

◆ ఖని ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరి ఖనిలో విచ్చలవిడిగా కల్తీ అహార పదార్థాల తయారీ రోజు రోజుకు అడ్డూ అదుపూ లేకుండా యదేచ్ఛగా తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్థానిక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటళ్లు, బేకరీలు. అదీ ఇదీ అని ఏదీ లేదు అంతటా కల్తినే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి ఆహారం జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిదని ఆహార భద్రత అధికారులు సూచిస్తున్నారు. నాణ్యతలేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న గోదావరి ఖని మార్కండేయ కాలనీ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులకు రామగుండం నగర పాలక సంస్థ గురువారం ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ లతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించి నిర్వాహకుల నుండి జరిమానా వసూలు చేశారు.





# ఓసిపి-టు ఉపతల గనిలో పర్యటించిన సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 10:-** రామగుండం-త్రీ ఏరియాలోని ఓసిపి-టు ఉపరితల గనిని గురువారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి. ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-టు ఉపరితల గని పరిధిలోని ఓ.బి. దంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉపరితల గని ఆవరణలో ప్రతిపాదిత నీటి తొట్టిలను ఏర్పాటుచేసే స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు. వారితోపాటు డీ.ఎఫ్.ఓ. శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్ తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.? ఇది తప్పక తెలుసుకోండి.!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్లు కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

## షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా.. ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతో మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.. అలసట, నీరసం దూరం అవుతాయి.

# ఆరోగ్య సౌకర్యాలకు, ప్రాథమిక సేవలకు సమర్థమైన యాక్సెస్ కల్పించడం పై చర్చలు

### • జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరీ




**శామీర్ పేట కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో "వేడి-ఆరోగ్యం/హీట్‌వేవ్" పై జిల్లా లోని ప్రాథమిక /పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు సమావేశం నిర్వహించబడింది. గురువారం ఈ సమావేశాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమా గౌరీ, అధ్యక్షత వహించారు, ఈ సమావేశం తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం, వాటి వల్ల జరిగే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనే విధానాలపై దృష్టి పెట్టింది. టాస్క్ ఫోర్స్ సమావేశంలో, అధిక ఉష్ణోగ్రతల సందర్భాల్లో ఆరోగ్య సౌకర్యాలకు, ప్రాథమిక సేవలకు సమర్థమైన యాక్సెస్ కల్పించడం పై చర్చలు జరిగాయి. అధిక ఉష్ణోగ్రతల కొరకై జాగ్రత్తల గురించి సమయానికి ముందస్తు ప్రజలకు హెచ్చరికలను ఆరోగ్య సౌకర్యాలకు, వారి ఇన్-చార్జీలకు అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. అంబులెన్సులు, ప్రాథమిక ఆరోగ్య సేవలు, నీరు, ఐస్ ప్యాక్స్, వంటి సామగ్రితో సేవలను అందించడానికి అవసరమైన ముందస్తు చర్యలపై పై కూడా చర్చించారు. రెవెన్యూ, వ్యవసాయం, నీరు, శానిటేషన్, కృత్రిమ పోషణ, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐసిడిఎస్, వాతావరణం, సంక్షేమం, కాలుష్య నియంత్రణ బోర్డు వంటి ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయం ఏర్పరచుకోవడానికి సూచించారు. వేడి ప్రభావాలకు ఎక్కువగా దారితీసే మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు బయట జరిగే బహిరంగ కార్యక్రమాల వంటి హాట్ స్పాట్లను గుర్తించడం ఎంతో అవసరమని డా సి ఉమా గౌరీ తెలిపారు. ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను, శీఘ్ర శీతలీకరణ చర్యలను సమర్థంగా ఏర్పాటు చేయడం గురించి కసరత్తు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మల్లీశ్వరి, మల్కాజ్గిరి డివిజన్ల డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు, డాక్టర్ శోభా రాణి, వెక్టర్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఎన్యూఎచ్‌ఎం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా గీత మాతాశిశువు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్రకల, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బిజెపి పార్టీకి ప్రజల ఆదరణ పెరిగింది

### • రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కంకణ బద్ధులై కదలాలి




**పెగడపెల్లి, ఏప్రిల్,10 (ది క్రైమ్ న్యూస్ ):** ధర్మపురి నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ప్రజల ఆదరణ పెరిగిందని ఇన్చార్జి కన్నా అంజయ్య అన్నారు. పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నం అంజయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రియాశీల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ మరింత పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజరాత్ లో జరిగిన సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని కానీ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ ను తరిమికొట్టి ఒక ఎమ్మెల్సీని ఒక ఎంపీ ని గెలిపించిన విషయం రేవంత్ రెడ్డి మర్చిపోయి పగటి కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే బ్రిటిష్ వాళ్ళు నాటిన బీజం అని కాంగ్రెస్ మొట్టమొదటి అధ్యక్షుడు ఎవరో అనేది రేవంత్ రెడ్డికి తెలియక పోవడం దారుణం అన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బిజెపిని గద్ద దించడానికి రెండో స్వాతంత్ర పోరాటం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని మోదీ భారత సంపదను తన మిత్రులకు దారా పోస్తున్నారని ఏదో ఒక రోజు దేశాన్ని అమ్మేస్తారని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అంబానీలు ఆదానీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. 2014 కంటే ముందు అంబానీలు ఆదానీలు ఈ దేశంలో లేరా అని ప్రశ్నించారు. స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశాన్ని మూడు ముక్కలు చేసిందని మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని ముక్కలు చేస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీని దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 14 న జరగనున్న అంబేద్కర్ జయంతిని వాడవాడల నిర్వహించి భారత రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని వినిపించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ అంబెడ్కర్ కు చేసిన అన్యాయం గురించి వాడవాడలా ప్రచారం చేసి రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కంకణ బద్ధులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగుల కొమురెల్లి, షేర్ అంజన్న, వరద రాము,కడారి జనార్ధన్,జక్కుల హరీష్,నెల్లి చందు,తడగొండ శ్రీనివాస్, తోడేటి గట్టయ్య, పెద్ది బీరయ్య కోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు..


# మానకొండూరులో ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో రాజ్యాంగాన్ని కించపరుస్తూ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు మేరకు మానకొండూర్ మండలంలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర గురువారంతో ముగిసింపుకు చేరుకున్న సందర్భంగా సదాశివపల్లిలో కరీంనగర్ 7వ డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం ఆద్వర్యంలో, ముంజంపల్లిలో కాంగ్రెస్ మండలాద్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆద్వర్యంలో గ్రామాల్లో నాయకులు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ముంజంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పాల్గొని మాట్లాడుతూ..... బిజెపి గాడ్ సే ను గాంధీజీతో పోల్చడం సిగ్గుచేటని, రాజ్యాంగాన్ని రచించిన అన్ని వర్గాలకు చెందిన అంబేద్కర్ ను పార్లమెంటులో అమిత్ షా కించపరిచడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. మతోన్మాద బిజెపి ప్రజలను మోసం చేసేందుకే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని బిజెపి దుర్మార్గపు ఆలోచనలను తిప్పికొట్టేందుకే రాష్ట్రంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని కానీ ఓర్వలేని ప్రతి పక్షాలు ప్రభుత్వంపై లేనిపోని అబద్దాలతో అసత్యపు ఆరోపనలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని దీనిని గమనించి ప్రజలు ప్రతిపక్షాల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం కాంగ్రెస్ మండలాద్యక్షుడు నందగిరి రవీంద్రచారి జన్మదిన సందర్భంగా కేకును తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, గుడాల మహెందర్,కనకం అశోక్, మందల బక్కా రెడ్డి, కత్తెర్ల రాజయ్య, బుర్ర శ్రీధర్ గౌడ్, కోండ్ర సురేష్, ముక్కెర సత్తీష్, కనకం కుమార్, కనకం రాకేష్, తమ్మిశెట్టి రాజేష్,కానిగంటి మల్లికార్జున్,బుర్ర శ్రీకాంత్ గౌడ్,రేమిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# విశ్వజి



## ప్రతీ దానికి టెన్షన్ పడుతున్నారా? అయితే ఈ జబ్బులు గ్యారెంటీ

టెన్షన్.. ఇప్పుడు చాలామంది జీవితాల్లో దీనిని తగ్గించడం కష్టంగా మారిపోయింది. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి వెరసి టెన్షన్ అందరి జీవితాల్లోనూ భాగంగా మారింది. ఇక బాగా టెన్షన్ పడితే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ టెన్షన్‌ను తగ్గించుకోవాలని ప్రశాంతంగా బ్రతకడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. టెన్షన్‌తో హైబీపీ టెన్షన్ తో చేయాల్సిన పనులు సరిగ్గా చేయకపోగా, అనవసరమైన రిస్కులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బాగా టెన్షన్ పడితే హైబీపీ వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. హైబీపీ మన శరీరంలోని ధమనుల గోడల పైన ఒత్తిడిని పెంచి మనకు గుండెపోటు, మరియు మూత్రపిండాల వ్యాధులు రావడానికి కారణమవుతుందని అందుకే టెన్షన్‌ను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. టెన్షన్ తో గుండెజబ్బులు, మధుమేహం టెన్షన్ ఎక్కువగా ఉన్నవారిలో గుండె పనితీరు దెబ్బతింటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. బాగా టెన్షన్ పడే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన ఒత్తిడి ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గించి, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉంది. టెన్షన్ తో జీర్ణ సమస్యలు, నిద్రలేమి టెన్షన్ జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన టెన్షన్ తలనొప్పికి కూడా కారణమవుతుంది. టెన్షన్ కారణంగా నిద్ర స్థాయి కూడా తగ్గుతుంది. నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ఫలితంగా శారీరక, మానసిక ఆరోగ్యం పైన ప్రతికూల ప్రభావం పడుతుంది. రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి! టెన్షన్ తో మానసిక, శారీరక సమస్యలు ఇక ఎక్కువ కాలం పాటు టెన్షన్ పడుతూ ఉండడం ఒక రకమైన ఆందోళనకు, డిప్రెషన్ కు కారణమవుతుంది. మానసిక రుగ్మతలకు కారణంగా మారుతుంది. ఎన్నో అనర్ధాలు కలిగించే టెన్షన్ ను పక్కన పెట్టి ప్రశాంతంగా జీవించడం ఉత్తమం. ప్రశాంతంగా ఉన్న వారికి ఎటువంటి రోగాలు వచ్చే అవకాశం లేదు. అందుకే టెన్షన్ తగ్గించుకోవటానికి యోగా, మెడిటేషన్ వంటివి చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

### మామిడిపండు తిన్న తర్వాత ఇవి తినొద్దు,


## ఈ పనులు అసలే చెయ్యొద్దు!



సమ్మర్ సీజన్లో అందరికీ ఇష్టమయ్యే పండ్ల రారాజు మామిడిపండు ఇప్పటికే మార్కెట్లోకి వచ్చింది. మామిడి పండ్లను చూస్తే ఎవరికైనా నోరూరుతుంది. మామిడి పండ్లు తినాలని అనుకోని వారు ఎవరు ఉండరు. మామిడిపండు రుచికి మాత్రమే కాదు, బోలెడన్ని పోషకాలతో మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయి. మామిడి పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఏ, ఫైబర్, ఆంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మామిడి పండ్లు తింటున్నారా? అంతేకాదు మన జీర్ణక్రియను మెరుగుపరిచే, పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఎంజైములు కూడా మామిడి పండ్లలో పుష్కలంగా ఉంటాయి. ఇక అటువంటి మామిడి పండ్లను తింటున్న వారు మామిడి పండ్లు తిన్న తర్వాత కొన్ని ఆహార పదార్థాలను తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ పొరపాటున తింటే అనవసరమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. మామిడి పండ్లు తిన్నాక ఇవి అసలే తినొద్దు మామిడిపండు తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తినకూడదు. మామిడి పండ్లతో పాల పదార్థాలను తీసుకోకుండా ఉంటేనే మంచిది. పాలు, పెరుగు, మజ్జిగ, శీతల పానీయాలు, మామిడి స్మూతీలు వంటివి తీసుకోకూడదు. మామిడి పండ్లను తిన్న తర్వాత వీటిని తీసుకుంటే జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. ఇవి జీర్ణక్రియను నిదానింపజేసి జీర్ణ సంబంధిత సమస్యలకు కారణమవుతాయి. ఇక మామిడి పండ్లను తినేవారు మామిడి పండ్లతో చీజ్ తినడం మంచిది కాదు. మామిడి పండు తిన్న తర్వాత ఇవి చేస్తే అనారోగ్య సమస్యలు
మామిడిపండు తిన్న తర్వాత బాగా వేడిగా ఉండే ఆహారాన్ని కానీ మసాలాతో చేసిన ఆహారాన్ని కానీ తినకూడదు. మామిడిపండు తిన్న తర్వాత మళ్లీ ఇతర పండ్లను తినడం వల్ల జీర్ణ సమస్యలు గ్యాస్ లేదా అజీర్ణ సమస్యలు వస్తాయి. ఇక మామిడిపండు తిన్న తర్వాత వెంటనే నిద్రపోతే కూడా జీర్ణక్రియలో ఇబ్బందులు వస్తాయి. తిన్న తర్వాత నిద్రకు ముందు ఒక అరగంట సమయమైనా గ్యాప్ ఉండాలి. రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి! మామిడి పండు తిన్నాక అనారోగ్య బారిన పడకుండా ఇవి చెయ్యండి ఇక మామిడిపండు తిన్న తర్వాత 30 నిమిషాల నుండి ఒక గంట వరకు కొన్ని పనులు చేయకుండా ఉంటేనే మంచిది. మామిడి పండు తిన్న తర్వాత బరువులు ఎత్తడం, శారీరక వ్యాయామాలు చేయడం వంటిది మంచిది కాదు. ఇక మామిడి పండు తినాలి అనుకునేవారు చేయకూడని పనులు, మామిడి పండు తిన్న తర్వాత తినకూడని పదార్థాలను ఖచ్చితంగా తెలుసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

## తీపి తిన్నా నో టెన్షన్..ఈ 7 డ్రై ఫ్రూట్స్ తింటే షుగర్ పెరగదు!

ప్రస్తుతం భారతదేశంలో చాలామందిని వేధిస్తున్న అతిపెద్ద సమస్య డయాబెటిస్. దీనిని షుగర్ వ్యాధి అని, మధుమేహం అని కూడా అంటారు. ప్రస్తుతం మనదేశంలో దాదాపు 9 కోట్లమంది షుగర్ పేషెంట్లు ఉన్నారు. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ అని కూడా పిలుస్తుంటారు. అయితే మీరు కూడా డయాబెటిస్ లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్నారా? రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం మీకు పెద్ద సవాలుగా ఉందా? తీపి పదార్థాలు అంటేనే భయపడుతున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. కొన్ని డ్రై ఫ్రూట్స్ రక్తంలో షుగర్ లెవల్స్ ని స్థిరీకరించడంలో సహాయపడతాయి. చాలా డ్రై ఫ్రూట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిని తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెరుగుతాయి. సరైన మోతాదులో తీసుకుంటే, ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి తింటే ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ తెలిపిన ప్రకారం.. గింజలు, విత్తనాలు వంటి ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల గ్లైసెమిక్ నియంత్రణలో గణనీయమైన మెరుగుదల ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచడానికి సహాయపడే ఆ అద్భుతమైన డ్రై ఫ్రూట్స్ ఏవో ఇక్కడ చూడండి. రక్తంలో షుగర్ లెవల్స్ ని తగ్గించే డ్రై ఫ్రూట్స్ పిస్తా వాస్తవానికి పిస్తాపప్పులను రెగ్యులర్ గా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయని అనేక పరిశోధనల్లో తేలింది. సమతుల్య ఆహారంలో పిస్తాపప్పులను చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తగ్గుతుందని, ఇన్సులిన్ స్థాయిలు మెరుగుపడతాయని ఓ అధ్యయనంలో తేలింది. వాల్ నట్స్ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే వాల్ నట్స్.. ఇన్సులిన్ నిరోధకతకు ప్రధాన కారణమైన వాపును తగ్గిస్తాయి. వీటి కూడా



తక్కువగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ ఇవి ముందుంటాయి, ఇది షుగర్ వ్యాధి ఉన్నవారికి చాలా ముఖ్యం. మహిళలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఏ వయస్సులో ఎక్కువ ఉంటుందో తెలుసా? ఎండుద్రాక్ష ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిలో ఫైబర్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి గ్లూకోజ్ జీవక్రియకు సపోర్ట్ చేస్తాయి. పరిశోధనల ప్రకారం ఎండుద్రాక్షలను మితంగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా పెరగవు. బాదం బాదంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, ఫైబర్ మాత్రం పుష్కలంగా ఉంటాయి. పలు అధ్యయనాల ప్రకారం బాదంపప్పు.. భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరగకుండా అడ్డుకుంటుంది. అంతేకాకుండా బాదంని దీర్ఘకాలికంగా తీసుకుంటే ఇన్సులిన్ సెన్సిటివిటీ కూడా మెరుగుపడుతుందని అధ్యయనాల్లో తేలింది. షుగర్ వ్యాధి ఉన్నవారికి చాలా ముఖ్యం. జీడిపప్పు ఇతర గింజలతో పోలిస్తే జీడిపప్పులో కొంచెం ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ..వీటిలో ఉండే మెగ్నీషియం, మోనోశాచురేటెడ్ కొవ్వులు మితంగా తీసుకుంటే రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. కాబట్టి జీడిపప్పుని కొద్దిగానే తినాలి. ఎవరినైనా టచ్ చేస్తే 'టక్కు' మని షాక్ కొడుతుందా? అసలు రహస్యం ఇదే ఖర్జూరం సాధారణంగా ఖర్జూరాలు తీపిగా ఉంటాయి కానీ వాటి మీడియంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒకసారికి 1-2 ఖర్జూరాలు వంటి చిన్న మొత్తంలో తింటే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా శక్తిని, పోషకాలను అందిస్తాయి. వీటిని గింజలతో కలిపి తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుంది. అంజీర్ ఎండిన అంజీర్ పండ్లు ఫైబర్ గొప్ప మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే సహజ సమ్మేళనాలు కూడా ఉంటాయి. వీటిని కూడా తక్కువగానే తినాలి. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 1-2 ముక్కలు తీసుకోవడం సురక్షితం అని నిపుణులు చెబుతున్నారు.

# మార్కెట్


## గోల్డ్ రివర్స్‌గేర్.. దిగివస్తున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ : బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. ఒకవైపు వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరమవుతుండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వెనక్కితీసుకుంటుండటంతో ఈక్విటీలతోపాటు అతి విలువైన లోహాలు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీంట్లోభాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో పదిగ్రాముల బంగారం ధర రూ.1,050 తగ్గింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.91,250కి దిగొచ్చింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే తగ్గి రూ.89,750కి దిగొచ్చింది. పసిడితోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి. కిలో వెండి రూ.500 తగ్గి రూ.93,200కి దిగొచ్చింది. కానీ, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 61.98 డాలర్లు ఎగబాకి 3,044.14 డాలర్లకు ఎగబాకగా, వెండి 2 శాతం అధికమై 30.41 డాలర్లకు చేరుకున్నది. అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం మరింత ముదురుతుండటంతో పెట్టుబడిదారులు వేచి చూసేధోరణి అవలంభిస్తున్నారని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. మరోవైపు, యూఎస్ ఫెడరల్ ఒపెన్ మార్కెట్ కమిటీ విడుదల చేయబోయే మినిట్స్, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై విశ్లేషకులు దృష్టి సారించారని చెప్పారు.



### గృహ, వాహన రుణాలు చౌక..

## అన్నిరకాల లోన్లపై తగ్గనున్న ఈఎంఐ భారం!




### మరింత దిగొచ్చిన కీలక వడ్డీరేట్లు

**రెపోరేటు పావుశాతం తగ్గి 6 శాతానికి**

**వృద్ధిరేటు అంచనా డౌన్.. ఈసారి 6.5%**

ముంబై : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వరుసగా రెండో ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను తగ్గించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను చేపట్టిన తొలి ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును మరో పావుశాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టినట్టు బుధవారం ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో 6.25 శాతం నుంచి 6 శాతానికి వచ్చింది. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును తొలిసారి పావుశాతం (6.5 శాతం నుంచి 6.25 శాతానికి) తగ్గించిన విషయం తెలిసిందే. 2020 మే తర్వాత ఈ ఫిబ్రవరిలోనే తగ్గించారు. ఈ క్రమంలో తాజా తగ్గింపు అరశాతానికి చేర్చగా.. గృహ, వాహన, వ్యక్తిగత రుణగ్రహీతలకు మరింత లబ్ధి చేకూర్చినైట్టెంది. ఈఎంఐల భారం ఇంకొంత దిగనున్నది మరి.

**మున్ముందు మరిన్ని కోతలు**

ఆర్బీఐ తమ ద్రవ్యవిధాన వైఖరిని 'న్యూట్రల్' నుంచి 'ఎకామ్డేటివ్'కు మార్చుకున్నది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు స్థిరంగా లేదా తగ్గడమో జరుగనున్నాయి. సోమవారం నుంచి బుధవారం వరకు 3 రోజులపాటు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా నేతృత్వంలో జరిగిన ద్రవ్యసమీక్షలో ఎంపీసీలోని మొత్తం ఆరుగురు సభ్యులూ రెపోరేటు తగ్గింపునకే ఓటేశారు. ఫలితంగా రెపోరేటుకు అనుసంధానమైన అన్ని ఈబీఎల్ఆర్ దిగిరానున్నాయి. రుణాల ఈఎంఐల భారం కూడా తగ్గనున్నదని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. పీ2ఎం పేమెంట్స్‌కు జోష్.. పర్సన్-టు-మర్చంట్ పేమెంట్స్ (పీ2ఎం) కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)లో లావాదేవీల పరిమితిని పెంచేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు ఆర్బీఐ అనుమతిచ్చింది. ప్రస్తుతం పీ2ఎంతోపాటు పర్సన్-టు-పర్సన్ (పీ2పీ) పేమెంట్స్‌కు యూపీఐ ద్వారా లక్ష రూపాయల లావాదేవీకే అనుమతి ఉన్నది. అయితే కొన్ని సందర్భాల్లో పీ2ఎం పేమెంట్స్‌ను రూ.2 లక్షలు, రూ.5 లక్షలదాకా చేసుకోవచ్చు.

**4 శాతంగా ద్రవ్యోల్బణం**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యోల్బణం 4 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యక్తం చేశారు. మునుపు దీన్ని 4.2 శాతంగా అంచనా వేసిన విషయం తెలిసిందే. దేశంలో వ్యవసాయోత్పత్తి బాగుందని, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయన్న ఆయన పరిస్థితులు ఇలాగే ఉంటే అన్నింటి ధరలు కూడా తగ్గుతాయన్న విశ్వాసాన్ని కనబర్చారు. కూరగాయల ధరలు దిద్దుబాటుకు లోనవుతుండటంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్టాన్ని తాకుతూ 3.8 శాతానికి చేరిన సంగతి విదితమే. ఫలితంగా ఆహార ద్రవ్యోల్బణం గణాంకాలు సైతం కిందకొస్తున్నాయి.

**వృద్ధి అంచనాకు కత్తెర**

దేశ జీడీపీ వృద్ధిరేటుకు ఆర్బీఐ కోత పెట్టింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6.5 శాతానికే పరిమితం కావచ్చని అంచనా వేసింది. మునుపు ఇది 6.7 శాతం గా ఉండటం విశేషం. అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు, విధానాల్లో అనిశ్చితి వల్లే ఆర్థిక వృద్ధి 0.2 శాతం మేర తగ్గవచ్చని అంచనా వేసినట్టు మల్హోత్రా తెలిపారు. వ్యవసాయ రంగం ఆశాజనకంగా కనిపిస్తున్నదని, తయారీ రంగం కోలుకుంటున్న సంకేతాలున్నాయని, సేవా రంగం స్థితిస్థాపకతను ప్రదర్శిస్తున్నదని చెప్తూనే.. టారిఫ్ వార్ దెబ్బకు భారతీయ వాణిజ్య ఎగుమతులు పడిపోవచ్చన్న ఆందోళనను వెలిబుచ్చారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందికరమేనని హెచ్చరించడం గమనార్హం. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తంగా దేశ ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చన్న మల్హోత్రా.. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 6.5 శాతం, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 6.7 శాతం, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 6.6 శాతం, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 6.3 శాతంగా అంచనా వేశారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

### మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన

### చంద్రబాబు హామీలు విస్మరించి అబద్ధాలతో కాలక్షేపం

### పాత బీహార్‌లో ఏపి తయారయ్యింది..

### రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

### కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్



అమరావతి : ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## నేటినుంచి సలేశ్వరం జాతర

### ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

అచ్చంపేట : చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహాబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహాబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది. ఫరహాబాద్ నుండి పదికిలోమీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్యప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు మూడు రోజులపాటు- సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷-లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరేట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించారు.

## బిఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి

### దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి

నిజామాబాద్ : దేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. కెసిఆర్ పాలనలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు. తెలంగాణ వజ్రోత్సవ సభలో ఇదే ప్రధానంగా ప్రచారం చేస్తామని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ పట్ల తీవ్రవ్యతిరేకత మొదలయ్యిందని అన్నారు.

## ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

### రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం

### పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాష్ట్రాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

## విశాఖ మేయర్ పీఠం పోరు

### 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం

### పోటాపోటీగా వైకాపా, టిడిపిల క్యాంపులు

### విదేశాలకు తరలిన కార్పోరేటర్లు

విశాఖపట్టణం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్ లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు-, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్టు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వలకూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది. మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్ కు నోటీ-సులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

## నేటినుంచి రెండ్రోజులు తుంబురతీర్థ ముక్కోటి

### భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి

తిరుమల : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు- వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

### టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

## తోపుదర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు నమోదు

అనంతపురం : వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఇటీవల పాపిరెడ్డిపల్లెలో వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కొంతమంది వైకాపా కార్యకర్తలు రాళ్లదాడికి పాల్పడటంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన కానిస్టేబుల్ ఫిర్యాదుతో గురువారం తోపుదుర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ భద్రతపై పోలీసులు చేసిన సూచనలను మాజీ ఎమ్మెల్యే పాటించలేదని కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్ హెలికాప్టర్ దిగకముందే వైకాపా కార్యకర్తలు దూసుకొచ్చారన్నారు. ఆపై హెలికాప్టర్‌పై పిడిగుద్దులు గుద్దినట్లు- ఫిర్యాదులో పేర్కొన్నారు. హెలిప్యాడ్ వద్ద కార్యకర్తలను తోపుదుర్తి రెచ్చగొట్టినట్లు-.. భద్రతా వైఫల్యంగా చూపేందుకు ప్రయత్నం చేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధరణ అయింది.

## తమ్ముడి దాడిలో అక్క మృతి

హైదరాబాద్ : క్షణికావేశంలో దారుణాలకు ఒడిగడుతున్నారు. ఆస్తుల కోసం కన్నతల్లిదండ్రులు, తోబుట్టువులుపై కూడా దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి చోటు నగరంలో చేసుకుంది. హైదరాబాద్ పాతబస్తీ చాదర్ ఘాట్ లో దారుణం వెలుగుచూసింది. అక్క, అన్న పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు ఓ తమ్ముడు. ఈ దాడిలో సోదరుడికి తీవ్ర గాయాలు కాగా అక్క ప్రాణాలు కోల్పోయింది. లక్ష్మిని ఆమె సోదరుడు మదన్ బాబు కత్తితో దాడిచేసి చంపేశాడు. గాయపడిన సోదరుడిని ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణానికి పాల్పడ్డట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.



# అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్

## హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.






# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.






# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

## యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ

రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.

## రెడీ అవుతోన్న రానానాయుడు

# వెబ్ సిరీస్ 2

వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.



# కథాబలం లేకుండా కామెడీ..చేయాలనుకున్నారు

## తికమక పెటించిన జాక్

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చిత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు-న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు- 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు- జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# ప్లేఆఫ్స్ చేరడం కష్టమేనా?

స్పోర్ట్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ చాలా ఆసక్తిగా కొనసాగుతోంది. టోర్నమెంట్‌లో 22 మ్యాచ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పుడు ప్రతి మ్యాచ్ కూడా ప్లే ఆఫ్‌ను దృష్టిలో పెట్టుకొని జట్లు ఆడతాయి. దీంతో ప్లేఆఫ్స్ బెర్త్‌కు చేరడానికి జరిగే ఈ సమరం మరింత ఉత్కంఠగా మారనుంది. ఐదేసి సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి ప్లేఆఫ్స్ చేరేందుకు చెమట చిందించాల్సిందే. ప్రారంభ మ్యాచ్‌ల్లో వరుస ఓటములు ఆ జట్లను భారీగానే దెబ్బతీస్తున్నాయి. ప్లేఆఫ్‌కు వెళ్లే మార్గాలను మరింత క్లిష్టంగా మార్చేస్తున్నాయి. %ఞూ% 2025లో 22 మ్యాచ్‌లు ఇప్పటివరకు జరిగాయి. ముంబై ఇండియన్స్ ఆడిన 5 మ్యాచ్‌లలో నాలుగింటిలో ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుది అదే పరిస్థితి. ఇప్పుడు టాప్ 4లో ఉన్న 3 జట్లు ఒక్కసారి కూడా ట్రోఫీని గెలవలేకపోయిన జట్లే ఉన్నాయి. మొదటి స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్, రెండో స్థానంలో గుజరాత్ టైటాన్స్, మూడో స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, నాల్గో స్థానంలో పంజాబ్ కింగ్స్ ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఆడుతున్న ప్రతి జట్టు 14 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తరువాత టాప్ 4లో ఉన్న జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. మిగిలిన జట్లు వచ్చే సీజన్ తమ లక్‌ను పరీక్షించుకోవాల్సి ఉంటుంది. అక్షర్ పటేల్ కెప్టెన్సీలోని ఢిల్లీ క్యాపిటల్స్



2025లో ఇప్పటివరకు ఆడిన ఏ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. సీజన్ 18లో అన్ని మ్యాచ్‌లు గెలిచిన ఏకైక జట్టుగా ఉంది. 3 మ్యాచ్‌లు ఆడి గెలిచిన డీసీ 6 పాయింట్లతో౦1.257 రన్‌రేటు కలిగి ఉంది. ఇప్పుడు ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మరో 5 మ్యాచ్‌లు గెలిస్తే సరిపోతుంది. శుభ్మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ 4 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లు గెలిచింది. ఈ జట్టుకి కూడా 6 పాయింట్లు ఉన్నాయి. దాని నెట్ రన్ రేట్ ౦1.031గా ఉంది. ఈ జట్టు ప్లేఆఫ్స్‌లో చోటు కోసం ఆడబోయే 10 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాలి. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని ఈ సీజన్‌లో దుమ్మురేపుతోంది. చాలా గట్టిపోటీ ఇస్తోంది. జట్టు బ్యాటింగ్, బౌలింగ్ ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో చాలా స్ట్రాంగ్‌గా ఉంది. నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఈజట్టు కూడా మూడింటిలో విజయం సాధించి ౦1.015 నెట్ రన్ రేట్ తో మూడో స్థానంలో ఉంది. ఇంకా ఈ జట్టు పది మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. వాటిలో ఐదు గెలిస్తే ప్లేఆఫ్స్‌కు వెళ్తుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ కింగ్స్ కూడా 4 మ్యాచ్‌లలో మూడింటిని గెలిచింది. ఈ జట్టు బ్యాటర్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు పంజాబ్ పాయింట్ల పట్టికలో నాల్గో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ తదుపరి 10 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాలి. రిషభ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ ఆడిన ఐదు మ్యాచ్‌లలో మూడింటిని గెలుచుకుంది. జట్టు పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. అది ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాలి. అందులో 5 మ్యాచ్‌లు గెలవాలి. అజింక్యా రహానే కెప్టెన్సీలోని మొదటి మ్యాచ్‌లోనే ఓడిపోయి టోర్నమెంట్‌ను ప్రారంభించింది. తర్వాత కాస్త కోలుకుంది. ఐదు మ్యాచ్‌లకు రెండు గెలిచి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. రాజస్థాన్ ప్లేఆఫ్స్‌కు చేరడానికి తదుపరి 10 మ్యాచ్‌లలో కనీసం 6 మ్యాచ్‌లు గెలవాలి. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబై ఇండియన్స్ గత సంవత్సరం కూడా బాగా ఆడలేదు. ఈ సీజన్ లో కూడా జట్టు అంతగా ఆకట్టుకునే ఆటతీరు కనబర్చడం లేదు. ముంబై 5 మ్యాచ్‌లు ఆడింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిందంటే చాలా ప్లేఆఫ్స్ పోటీ నుంచి తప్పుకున్నట్టే. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని చెన్నై సూపర్ కింగ్స్ 5 లో ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. అది పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. అది కూడా 9 మ్యాచ్‌లు ఆడాలి. కానీ ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే కనీసం 7 మ్యాచ్ లు గెలవాలి. పాట్ కమిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి కూడా చెన్నై, ముంబై కంటే దారుణంగా ఉంది. ఆ జట్టు కూడా 5 లో 4 మ్యాచ్‌లు ఓడింది. నెట్ రన్ రేట్ ఆధారంగా జట్టు చివరి స్థానంలో ఉంది. హైదరాబాద్ కూడా తదుపరి 9 మ్యాచ్ లలో 7 మ్యాచ్ లు గెలవాలి. లేకపోతే జట్టు ప్లేఆఫ్స్ కు చేరే అవకాశం దాదాపుగా లేనట్టే.



## ఆసియా ఛాంపియన్‌షిప్ నుంచి సింధు ఔట్

2025 ఆసియా ఛాంపియన్?షిప్?లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్?లో నెగ్గిన సింధుకు హోరాహోరీగా సాగిన రెండో రౌండ్?లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్?కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్?షిప్ టోర్నమెంట్? నుంచి నిష్క్రమించింది. జపాన్?కు చెందిన యమగుచితో సింధు గురువారం రెండో రౌండ్?లో ఢీ కొట్టింది. ఈ మ్యాచ్?లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్?లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్??లో సింధు కమ్?బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్??ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. డూ ఆర్ డై సెట్?లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్?లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్? సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, గత నాలుగు టోర్నమెంట్?ల్లో సింధు రెండో రౌండ్ దాటకపోవడం గమనార్హం.సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్?షిప్?లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్?లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్?లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. ఇక కుల్వంత్?తో ఢీ కొట్టిన కిరణ్ 21-19 13-21 16-21 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్?డ్ డబుల్స్?లో భారత జోడీ ధ్రువ్ కపిల- తానిషా క్రాస్టో క్వార్టర్ ఫైనల్?కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్ వీ- నికోల్ గొంజాలెస్ చాన్?ను ఢీ కొట్టింది . ఈ రౌండ్?లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్?కు దూసుకెళ్లింది.



## విశ్వ క్రీడల్లో క్రికెట్..

### 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌కు అనుమతి

లాస్ ఏంజిలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే చివరి సారిగా 1900లో ఒలింపిక్స్ లో క్రికెట్ జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇన్నాళ్లకు అంటే, దాదాపు 128 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మక లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు లభించింది. తాజాగా ఈ ఒలింపిక్స్ లో క్రికెట్ కు సంబంధించిన మరో కొత్త విషయాన్ని అధికారికంగా ప్రకటించారు ఒలింపిక్స్ నిర్వాహకులు. ఈ లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను 20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు నిర్వాహకులు. మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో 6 జట్లు చొప్పున పాల్గొననున్నాయి. ఒక్కో జట్టు నుంచి 15 మంది చొప్పున మొత్తం 90మంది క్రికెటర్లకు అనుమతినిస్తూ ఐఓసీ నిర్ణయం తీసుకుంది. టీ20 ర్యాంకింగ్స్ లో ఉన్న టాప్-6 జట్లే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. అయితే అమెరికా హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న నేపథ్యంలో వారికి మాత్రం నేరుగా ప్రవేశం దక్కే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. దీని బట్టి, మిగతా ఐదు స్థానాలకు మాత్రం ర్యాంకింగ్స్ లో జట్టు పోటీ పడాలి. ప్రస్తుతం పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ టాప్ 5లో ఉన్నాయి. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, భారత్, దక్షిణాఫ్రికా జట్లు ముందున్నాయి. కానీ 2028 ఒలింపిక్స్ ఇంకా నాలుగేళ్లు సమయం ఉంది కాబట్టి, ఈ ర్యాంకింగ్స్‌లో మార్పులు జరగొచ్చు.ఒలింపిక్స్‌లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్లు ఆడితే, అది క్రికెట్ అభిమానులకు అసలైన మజానిస్తోందన్న సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, వారు టాప్ - 5లో చోటు సంపాదించుకోవడం కోసం గట్టిగానే పోటీ పడాల్సిన అవసరం ఉంటుంది. కాగా, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్ లో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. అయితే మనం పైన చెప్పుకున్న జట్ల ఎంపిక అనేది కేవలం అంచనా మాత్రమే. 2028 ఒలింపిక్స్ నిర్వహించే నాటికి %u%20 ర్యాంకింగ్స్‌లో మార్పులు వస్తే జట్ల ఎంపికలో కూడా మళ్లీ మార్పులు రావచ్చు. కాబట్టి ఇవే ఫైనల్ అనేది స్పష్టం చేయలేము. దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలిపింక్స్‌లో మళ్లీ క్రికెట్‌ను నిర్వహించబోతున్నారు. 1900 ఒలింపిక్స్‌లో తొలిసారిగా క్రికెట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో బ్రిటన్, ఫ్రాన్స్ రెండు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. ఇందులో 158 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన బ్రిటన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ఫ్రాన్స్ కాంస్యం అందుకుంది. ఆ తర్వాత కొన్ని అనివార్యకారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి తప్పించారు.

## ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా పంపడమేంటి?

### టీమిండియా మాజీ క్రికెటర్ కైఫ్ అసహనం

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపించాడాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తప్పు బట్టాడు. ఇది ఏ మాత్రం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇప్పటికే ఇద్దరు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా బయటకు వచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్.. తమ బ్యాటర్ తిలక్ వర్మను రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 23 బంతుల్లో 25 పరుగులే చేసి తీవ్ర తడబడిన తిలక్ వర్మను.. ముంబై ఇండియన్స్ రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించింది. ఇది సరికాదని తీవ్ర విమర్శలు రాగా.. తలకు బంతి తగలడంతోనే అతన్ని బయటకు పంపించామని హార్దిక్ పాండ్యా వివరణ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్ తమ బ్యాటర్ అయిన డెవాన్ కాన్వే(69 నాటౌట్)ను బయటకు రప్పించింది. ఈ రెండు సందర్భాల్లో ఆ జట్లకు ఓటమే ఎదురైంది. తాజాగా ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన మహమ్మద్ కైఫ్.. అసహనంతో ఆయా జట్లు రిటైర్డ్ ఔట్ నిర్ణయాన్ని తీసుకుంటున్నాయని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో రాహుల్ తెవాటియా బ్యాటింగ్‌కు ఇలానే ఫ్రస్టేట్ అయి రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపిస్తే అతను 5 బంతుల్లో 5 సిక్స్‌లు కొట్టి మ్యాచ్ గెలిపించేవాడా? అని కైఫ్ ప్రశ్నించాడు.'అసహనంతో జట్లు రిటైర్డ్ ఆప్షన్ ఉపయోగించుకుంటున్నాయి. ఈ చిట్కా చాలా తక్కువ సందర్భాల్లో ఫలితం ఇస్తోంది. అతి తక్కువ మంది బ్యాటర్లు మాత్రమే తొలి బంతిని సిక్సర్‌గా తరలిస్తారు. చాలా సందర్భాల్లో క్రీజులో పోరాడుతున్న బ్యాటర్లే విజయాలను అందించారు. రాహుల్ తెవాటియా బ్యాటింగ్ గుర్తుందా? అతను ఆఖరి 5 బంతుల్లో 5 సిక్స్‌లు బాది తన జట్టును గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో తొలి 19 బంతుల్లో అతను 8 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ పేర్కొన్నాడు.ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగారు. ఈ రూల్‌ను ఉపయోగించుకున్న తొలి బ్యాటర్‌గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఐపీఎల్ 2022 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన అతను రిటైర్డ్ ఔట్‌గా మైదానం వీడాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో అథర్వ టైడ్, సాయి సుదర్శన్ ఈ రూల్‌ను ఉపయోగించారు. తాజా సీజన్‌లో తిలక్ వర్మ, డెవాన్ కాన్వే రిటైర్డ్ ఔటయ్యారు. ఈ ఐదు సందర్భాల్లో ఈ రూల్‌ను ఉపయోగించిన జట్లకు రెండు సార్లు మాత్రమే విజయం దక్కింది.





## సంజూ శాంసన్‌కు జరిమానా..

పరాజయ భారంతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ పై బీసీసీఐ కొరఢా ఝళిపించింది. బుధవారం గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను అతనికి రూ.24 లక్షల జరిమానా విధించింది. ఈ సీజన్ లో ఇలాంటి తప్పిదానికి పాల్పడటంతో రాయల్స్ కు ఇది రెండోసారి కావడం గమనార్హం. గతంలో రియాన్ పరాగ్ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను రాయల్స్ పై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. తాజాగా రెండోసారి కూడా ఇలాంటి పొరపాటు చేయడంతో ప్లేయింగ్ లెవన్ లోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ.6 లక్షల జరిమానా విధించింది. ఇంపాక్ట్ ప్లేయర్ కు కూడా ఇది వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. గుజరాత్ పై తమ ప్రణాళికలు ఫలించలేదని సంజూ పేర్కొన్నాడు. గుజరాత్ తో ఆరంభంలోనే తమ బౌలర్లు ప్రణాళికలకు తగినట్లుగా బౌలింగ్ చేశారని, ముఖ్యంగా గుజరాత్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను మంచి ప్లాన్ తో జోఫ్రా ఆర్చర్ ఔట్ చేసినట్లు సంజూ తెలిపాడు. ఆ తర్వాత బౌలర్లు ఎక్కువగా పరగులు సమర్పించుకోవడం, అనుకున్న దానికంటే 15-20 పరుగులు ఎక్కువగా ఇచ్చారని పేర్కొన్నాడు. అలాగే బ్యాటింగ్ లో కీలకదశలో వికెట్లు కోల్పోవడం కొంపముంచిందని తెలిపాడు. ముందుగా తనతో మంచి భాగస్వామ్యం నెలకొల్పిన పరాగ్ కీలకదశలో ఔటయ్యాడని, ఆ తర్వాత షిమ్రాన్ హిట్ మెయర్ బౌండరీలు బాదుతూ, టచ్ లో ఉన్నప్పుడు, అనవసరంగా తాను ఔటయినట్లు విచారం వ్యక్తం చేశాడు. ఇక ఈ సీజన్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే రాయల్స్ గెలుపొందింది. ఛేజింగ్ లో రెండుసార్లు విఫలమైంది. దీంతో ప్రస్తుతం రెండు విజయాలతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. మాజీ చాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ సత్తా చాటుతోంది. నాలుగో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేసును దక్కించుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ పై 58 పరుగులతో విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (82)తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో తుషార్ దేశ్ పాండే, మహీశా తీక్షణకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. షిమ్రాన్ హిట్ మెయర్ (52) అద్భుతమైన ఫిఫ్టీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. బౌలర్లలో ప్రసిధ్ కృష్ణకు మూడు వికెట్లు దక్కాయి.

## రషీద్ ఖాన్ నో లుక్ షాట్..

### యశస్వి జైస్వాల్ అద్భుతమైన క్యాచ్

ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ తన వంతు పాత్ర పోషించాడు. 7వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రషీద్.. మొత్తంగా చివర్లో 4 బంతులు ఎదుర్కొని ఒక సిక్స్, ఒక ఫోర్‌తో 12 పరుగులు చేశాడు. ఆ రెండు బౌండరీలు అతడు రాయల్స్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే ఓవర్‌లో కొట్టడం గమనార్హం. కానీ అదే ఓవర్ 6వ బంతికి రషీద్ ఓ చిత్రవిచిత్రమైన షాట్ కొట్టేందుకు ప్రయత్నించి.. ఊహించని విధంగా అవుట్ అయ్యాడు. రషీద్ నో లుక్ షాట్ అతడికి బౌండరీ తెచ్చిపెడుతుందని అనుకుంటే.. యశ్వసి జైస్వాల్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 217 పరుగులు చేయగా.. టార్గెట్ ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడమే కాదు.. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని అందుకుని పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచింది.